
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
శనివారం 23 ఆగస్టు 2025 | 5

నేడు సీఎం చంద్రబాబు రాక

పెద్దాపురం, సామర్లకోటలో పర్యటన





సామర్లకోట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తొలి సారిగా కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజక వర్గంలో సీఎం చంద్రబాబు శనివారం రోజంతా పర్యటించనుండడంతో అటు ప్రజాప్రతినిధులే కాదు, జిల్లాఅధికార యంత్రాంగం సైతం ఉరుకులు పరుగులు పెడుతున్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉండవిల్లిలోని సీఎం చంద్రబాబు స్వగృహం నుంచి శనివారం ఉదయం 10.10 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరతారు. 11.00 గంటలకు పెద్దాపురం రోడ్లో ఏర్పాటుచేసిన హెలీపాడ్‌లో దిగుతారు. 4.40 గంటలకు పర్యటన ముగించుకుని హెలీకాప్టర్‌లో అమరావతికి బయలుదేరతారు. ఈమేరకు 1,045 మందితో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. వీరిలో అడిషనల్ ఎస్పీలు ఐదుగురు, డీఎస్పీలు 14 మంది, సీఐలు 51 మంది, ఎస్ఐలు 91 మంది, ఏఎస్ఐలు, హెచ్‌సీలు 183 మంది, పోలీసులు 467 మంది, మహిళా పోలీసులు 69 మంది, హోంగార్డులు 165 మందితో బందోబస్తు నిర్వహించనున్నట్టు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. సామర్లకోట పూర్ణా కల్యాణ మండపంలో శుక్రవారం మధ్యాహ్నం బందోబస్తు సిబ్బందికి తగు ఆదేశాలిచ్చారు. ఆయా వేదికల వద్ద నిఘా విస్తృతం చేశారు. మునుపెన్నడూ లేనివిధంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పాస్‌లు ఉన్న వారినే లోనికి అనుమతించనున్నారు. ఆయా సంస్థలకు చెందిన పాత్రికేయులు ఒక్కొక్కరిని మాత్రమే అనుమతించేలా చర్యలు తీసుకున్నారు. ఇక విస్తృత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా పోలీసు అధికారులు పలు వాహనాలను దారి మళ్లిస్తూ ట్రాఫిక్ చర్యలు చేపట్టారు. సామర్లకోట నుంచి పెద్దాపురం వెళ్లే అన్ని భారీ వాహనాలను సామరకోట ఏడీబీ రోడ్డు మీదుగా పెద్దాపురంనకు శుక్రవారం సాయంత్రం నుంచే మళ్లిస్తున్నారు. పిఠాపురం, కిర్లంపూడిల మీదుగా సామర్లకోట మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నారు. ఆర్టీసీ బస్సులను ఏడీబీ రోడ్డు మీదుగా మళ్లిస్తున్నారు. సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ సామర్లకోట, పెద్దాపురంలలో పర్యటిస్తూ కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్‌లకు సూచనలిచ్చారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సమావేశాలను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

హెలీకాప్టర్ ట్రయల్ రన్

సీఎం చంద్రబాబు పర్యటన దృష్ట్యా ముందస్తుగా భద్రతా చర్యల్లో భాగంగా అమరావతి నుంచి సామర్లకోటకు హెలీకాప్టర్ ట్రయల్ రన్ శుక్రవారం నిర్వహించారు. సామర్లకోట-పెద్దాపురం రోడ్‌లో హెలీపాడ్ ఏర్పాటుచేశారు. సామర్లకోటలో హెలీకాప్టర్ ల్యాండ్ అయిన తర్వాత మళ్లీ అమరావతికి తరలివెళ్లింది.



గోదావరికి వరద పోటు

7

13 లక్షల క్యూసెక్కులు దిగువకు

నేడు స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర

రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. శనివారం జరగనున్న స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర, స్వమిత్వ, రీసర్వేలపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, అన్ని విభాగాధిపతులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ శనివారం ఆగస్టు నెల థీమ్ పరిశుభ్రత, పరిశు భ్రతతో పాటు వ్యాధుల నియం త్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలను తొలగించడం, దోమల నివారణ, నీటి ద్వారా సంక్రమించే వ్యాధులపై అవగాహన కల్పించడం వంటి కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. కార్యాలయాలను శుభ్రపరచుకోవాలని సూచించారు. సంబంధిత యాప్‌లో శనివారం ఫోటోలు, నివేదికలను వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. స్వామిత్ర, రీసర్వే పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్వమిత్వయోజన రీసర్వే పగడ్బందీగా జరగాలంటే మండల స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని అందులో తహశీల్దార్, మండల సర్వేయర్, నైపుణ్యంతో కూడిన సచివాలయ కార్యదర్శి ఉండాలన్నారు,డిప్యూటీ ఎంపీడీవో నోడల్ అధికారిగా కీలక పాత్ర పోషించాలన్నారు. ఇప్పటి వరకు 190 గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద 15 గ్రామాల్లో పనులు పూర్తయ్యా యని.. 16 గ్రామాల్లో రీ సర్వే కొనసాగు తుందన్నారు.గ్రామాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసి నిర్దేశించిన అంచనాల ప్రకారం రీసర్వే పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.



గోదారి బతుకులు!

గోదారమ్మ ఒడిలో ఆటుపోటుల జీవనం. ఏళ్ల తరబడి లంకావాసం.. గోదారమ్మ ఉగ్రమైన రోజుల్లో నగరంలో ఏడాదికోమారు పునరావాసం.మనుషులు పునరావాస కేంద్రంలో.. ఇంట్లో సామగ్రి పడవలో..వరద తగ్గిన తర్వాత తిరిగి ఇళ్లకు వెళ్లే సరికి మిగిలేది బురద.. రగిలేది ఆవేదన. గత 30 ఏళ్లుగా ఆరు లంక గ్రామాల్లో వెయ్యి కుటుంబాలు జీవనం సాగిస్తున్నా.. వరద వేళ ఇదీ లంకల్లోని మత్స్యకార జీవితాల కథా చిత్రమ్.

ప్రతి ఏడాది ఆటు పోట్లు

- వరదొస్తే ఊరు పొమ్మంటుంది
- పునరావాస కేంద్రం రమ్మంటుంది
- ఏళ్లుగా తీరని మత్స్యకారుల వేదన
- సొంతిళ్లివ్వాలని డిమాండ్

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

గోదారమ్మ చల్లని ఒడి.. అదే వారి బతుకు బడి.. ఇది ఏడాదిలో 10 నెలలు మాత్రమే.. వర్షాకాలం సీజన్ ఆరంభమైందా.. బతుకు కుదురు ఉండదు..గోదావరి వరద పెరుగుతూ ఉంటే..గూడు వదలాల్సిందే.. పునరావాస కేంద్రం వైపు దౌడ్ తీయాల్సిందే. తూర్పుగోదావరి జిల్లాలోని లంకల్లో జీవనం సాగించే మత్స్యకారులు వర్షాకాలం, వరదల సమయంలో నరకం అనుభవిస్తారు. వరద నీరు ఉప్పొంగుతూ ఇంటి వైపు వస్తూ ఉంటే ఒకటే ఆందోళన. ప్రధానంగా రాజమహేంద్రవరం గోదావరి పరిసర ప్రాంతంలోని లంకల్లో ఏళ్ల తరబడి బతుకు నావను లాగుతున్న వందల కుటుంబాల్లో ఏడాదికోమారు అలజడి తప్పదు.

లంకల్లో వెయ్యి మంది..

గోదావరి మధ్యలో సహజసిద్ధంగా ఏర్పడిన ఎదుర్లమ్మలంక, కేతావారిలంక, బ్రిడ్జిలంక, గౌతమిఘాట్ లంక తదితర మరో రెండు లంకల్లో వెయ్యి మంది వరకూ మత్స్యకారులు 30 ఏళ్లకుపైబడి నివాసం ఉంటున్నారు.గోదావరిలో చేపల వేట వీరి జీవనాధారం. కుటుంబం అంతా కష్టపడి ఏడాదిలో 10 నెలలు ఎంతో హాయిగా గడిపేస్తారు.ఏడాదిలో వరదలు సమీపించే రెండు నెలలు నరకం చూస్తారు. ఎందుకంటే 10 నెలలు నివాసం ఉన్న ఆవాసాలను వదిలి నగరం వైపు వస్తారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటారు.ఇళ్లలోని కొద్దిపాటి సామగ్రి పడవల్లో ఉంచి టార్పాలిన్లు కడతారు. గోదావరి శాంతించిన తర్వాత ఇళ్లకు వెళితే మరో నరకం కనిపిస్తుంది. ఇంటా, బయటా బురద అడుగుల మేర మేట వేసి ఉంటుంది. వరదలో కొట్టుకుపోగా మిగిలిన సామాన్లను ఒబ్బిడి చేసుకుంటారు.కొందరివి ఇళ్లు గోదాట్లో కలిసిపో తుంటాయి. మళ్లీ అప్పోసప్పో చేసి గూడు కట్టుకుంటారు.

పునరావాసానికి 500 మంది

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం పునరావాసం కల్పించి తోడుగా నిలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో లంకలు పూర్తిగా మునిగిపోయే స్థితికి చేరే వరకూ పట్టించుకునే వారే కానరాలేదు. కూటమి ప్రభుత్వంలో వరద లంక గట్లను తాకగానే పడవల్లో జాగ్రత్తగా మత్స్యకారులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.ఇలా ఈ ఏడాది 500 మంది వరకూ మత్స్యకారులను అల్కట్‌తోట మునిసిపల్ కల్యాణ మండపం, చందా సత్రానికి సుర క్షితంగా చేర్చారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయం కల్పిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో వీటికి రోజుకు రూ.320 ఉండగా కూటమి ప్రభుత్వం రూ.350 చేసింది. నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించింది. పిల్లలకు పాలు, స్నాక్స్ ఇస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం రూ.2వేల చొప్పున పరిహారం ఇస్తే.. కూటమి ప్రభుత్వం మరో వెయ్యి రూపాయలు రెట్టింపు చేసి రూ.3 వేలు చేతిలో పెడుతోంది. ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఒక కిలో చొప్పున కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు, ఒక లీటరు వంట నూనెను గతేడాది అందజేశారు. ఇప్పుడూ అదే మాదిరిగా ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలు పునరావాస కేంద్రంలో తలదాచుకోగా.. మగవారు పడవలకు కాపలాగా ఉంటున్నారు. ఎందుకంటే ఒక్కో ఇంజను బోటు సుమారు రూ.3 లక్షలు ఖరీదు చేస్తుంది. వరద ఉధృతికి ఎక్కడ కొట్టుకుపోతుందోననే భయంతో గోదావరి వద్దే కాపలాగా ఉంటున్నారు. ఒక్కో పూట తిండి లేకపోయినా పడవలే జీవనాధారం కావడంతో వాటి వద్దే కనిపెట్టుకొని ఉంటున్నారు. పునరావాస శిబిరాలను కలెక్టర్ పి.ప్రశాంతి ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. శుక్రవారం అల్కట్‌తోట సమీపంలోని కల్యాణ మండపాన్ని సందర్శించారు. మత్స్యకారుల కోరిక మేరకు అక్కడే వారికి నచ్చిన శాకాహారం వండి వడ్డించాలని ఆదేశించారు.

ఇళ్లిస్తే వచ్చేస్తాం



లంకల్లో నివాస ఏర్పాట్లు చేసుకున్నా.. వరదలు వచ్చినప్పుడు నరకం చూస్తున్నాం. గోదావరి తగ్గిన తర్వాత ఇంటికెళ్తే బురద.. శుభ్రం చేసుకోడానికి నెల పడుతుంది. మాకు ఇళ్లిస్తే ఊళ్లోకి వచ్చేస్తాం.
- సూర్యకాంతం, కేతావారిలంక

వైసీపీ ఉత్తి పట్టాలు



వైసీపీ వాళ్లు ఇళ్ల పట్టాలిచ్చారు. అవన్నీ ఉత్తివేనని తేలిపోయింది. స్థలం చూపించమంటే చూపించడం లేదు. చంద్రబాబు అయినా మమ్మల్ని పట్టించుకొని ఇళ్లను ఇప్పించాలి.
- వెంకటరమణ, ఎదుర్లమ్మలంక

గూడు కల్పిస్తే..

లంకల్లో మత్స్యకారులకు వేట ఒకటే జీవనా ధారం. రోజూ వేట సాగించి వాటిని అమ్ముకొని జీవనం సాగిస్తారు. వరదల వేళ పడవలు ఒడ్డుకు చేరక తప్పదు. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటారు.ప్రతి ఏడాదీ ఈ నరకం తప్ప డం లేదని.. నగర పరిధిలో గోదావరి సమీ పంలో తమకు పక్కా ఇళ్ల నిర్మించి ఇవ్వాలని మత్స్యకారులు కోరుతున్నారు.ఈ లంకల్లో నివసి స్తున్న వారిలో కొందరు యానాం నుంచి ఉపాధి కోసం వచ్చి స్థిరపడిన వాళ్లు ఉన్నారు. వారికి రేషన్ కార్డు, ఆధార్ వగైరాలు యానాంలో ఉం టాయి. దీంతో మత్స్యకారులకు సొంత గూడు కల్పించడం అనేది జరగడంలేదు. ఇకనైనా సర్వే చేపట్టి లంకల్లోని మత్స్యకారులను నగరం లోకి తీసుకురావాల్సిన అవసరత కనిపిస్తోంది.

ఇవీ కావాలి..



పునరావాస కేంద్రాల్లో ఉదయం రెండు రకాలతో టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి స్వీటు, కూర, పప్పు, వేపుడు, సాం బారు, పెరుగు, పచ్చడితో భోజనం వడ్డిస్తున్నారు. అయితే మత్స్యకారులు మాంసాహారం ఎక్కువగా తీసుకుంటారు. వారంలో కనీసం రెండు మూడు మార్లయినా భోజనంలో ఏదైనా మాంసాహారం ఉండాలని కోరుతున్నారు.పునరావాస కేంద్రాల్లో టీవీలు ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తున్నారు. గతేడాది గర్భిణులు, వృద్ధులకు మంచాలు ఏర్పాటు చేశారు. సామగ్రి పెట్టుకోడానికి అల్మారాలు పెట్టారు. కానీ ఈ ఏడాది వాటిని మరిచారు.



నేడే తుది గడువు

వినాయక మండప దరఖాస్తులకు

- విగ్రహం 5 అడుగులు మించరాదు
- ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే పందిళ్లు, మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని.. ఎలాంటి చలానాలు చెల్లించాల్సిన అవసరం లేదని ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసుల అనుమతుల్లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయకూడదన్నారు. తాత్కాలిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టంలను ఉపయోగిస్తే చర్యలు తప్పవన్నారు. శనివారం రాత్రి 8 గంటల లోపుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలన్నారు. వినాయక చవితి నుంచి 11 రోజుల లోపుగానే నిమజ్జనాలకు అనుమతి ఉంటుందన్నారు. మైక్ పర్మిషన్‌కి వారి పరిధిలోని డీఎస్పీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలంటే స్థానిక సంస్థల అనుమతి తీసుకోవాలన్నారు. స్థలం యజమాని నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. విగ్రహాల ఎత్తు 5 అడుగులు మించరాదని తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి కార్యక్రమాలకూ అనుమతి ఉండదన్నారు. వలంటీర్లు, రాత్రి ఇన్‌చార్జుల జాబితాను ముందుగానే పోలీసులకు అందజేయాలని సూచించారు.అనుమతి లేకుండా ఫ్లెక్సీలు పెట్టకూడదన్నారు. సింగిల్ విండో విధానంలో https://ganeshutsav.net వెబ్‌సైటు ద్వారా సులభంగా అనుమతులు పొందవచ్చన్నారు. శాంతి భద్రతలకు విఘాతం, ట్రాఫిక్‌కి ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలన్నారు.

యువకుడి హత్య

భార్యపై అనుచితంగా మాట్లాడాడని..

- హత్యకేసులో వీడిన మిస్టరీ
- మద్యం తాగుతూ ఒకరిపై ఐదుగురి దాడి
- వీఆర్‌వో ఎదుట లొంగిపోయిన నిందితులు

రాజమహేంద్రవరం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి) : భార్యపై అనుచితంగా మాట్లాడాడని స్నేహితుడిని మరో ఐదుగురు స్నేహితులు కలిసి హత్య చేశారు. కోటిపల్లి బస్టాండు సమీపంలోని రోటరీ కైలాస భూమికి దగ్గరలో ఈ నెల 15న కుళ్లిన స్థితిలో లభ్యమైన యువకుడి మృతదేహం కేసులో ఐదుగురు యువకులను అరెస్టు చేశామని టూటౌన్ సీఐ శివ గణేశ్ శుక్రవారం తెలిపారు.వేపాడి సతీశ్ కుమార్ మూడేళ్లగా రైళ్లలో సమోసాలు విక్రయిస్తుంటాడు.ఈ నెల 8న అర్ధరాత్రి సమ యంలో ఇంట్లో టీవీ సౌండ్ ఎక్కువగా పెట్టాడని తండ్రి మందలించడంతో అలిగి బయటకు వెళ్లిపోయాడు.అనంతరం తిరిగి రాలేదు. ఇదిలా ఉండగా సతీశ్ సోదరుడు వేపాడి నాగ సుబ్రహ్మణ్యానికి 15వ తేదీన సతీశ్ స్నేహితులు శివ కుమార్ (పెప్సీ), కృష్ణ కనిపించారు. సతీశ్ కనిపించడం లేదని చెప్ప డంతో తాము అప్పుడప్పుడూ మద్యం తాగడానికి కైలాస భూమి లోపలికి వెళుతుంటామని వాళ్లిద్దరూ చెప్పారు. అక్కడికి వెళ్లి వెతుకుతుండగా కుళ్లిన స్థితిలో మృతదేహం కనిపించింది. నిక్కరు తదితర వస్తువుల ఆధారంగా తన తమ్ముడని గుర్తుపట్టి తమకు ఫిర్యాదు చేసినట్టు సీఐ తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ శ్యాం సుందర్‌కి ఆల్కట్ గార్డెన్స్‌కి చెందిన భాగ్ రాధాకాంత్, భాగ్ గౌతం, దొంగ సొధి రాజు, బాలాజీ పేటకు చెందిన మోటూరి రవి, భీమవరం గాంధీపురానికి చెందిన నమ్మి సూర్య తేజను 47వ వార్డు వీఆర్వో అప్పగించారు. వాళ్లను విచారించగా జరిగిన విషయం చెప్పారు. 9వ తేదీ తెల్లవారుజామున సతీశ్‌తో ఈ ఐదుగురూ కలిసి మద్యం తాగడానికి కైలాస భూమి లోపలికి వెళ్లారు.అంతకు ముందు రోజున రాధాకాంత్ భార్యపై సతీశ్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. దీంతో తెల్లవారుజామున మందు తా గుతున్న సమయంలో సతీశ్‌ని క్షమాపణ చెప్పాలని ఒత్తిడి చేయగా అతడు నిరాకరించడంతో మిగతా వాళ్లు కొట్టారు.దీంతో సతీష్ అక్కడికక్కడే మృతిచెందాడు.మృతదేహాన్ని ఈడ్చుకెళ్లి గోడ అవతల తుప్పల్లో పడేశారు.తర్వాత వాళ్లు భీమవరం.. అక్క డి నుంచి హైదరాబాద్ పారిపోయారు. పోలీసులు గాలిస్తు న్నా రని తెలుసుకుని వీఆర్వో సహాయంతో స్టేషనుకు వచ్చి లొంగిపోయారన్నారు.

పుష్కరాల్లో రద్దీ నియంత్రణకు ఏఐ

రాజమహేంద్రవరం పర్యటనలో పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్





మహిళామార్ట్, గోదావరి రివర్ ఫ్రంట్ పనులు పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్, కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 10 ప్రధాన పనితీరు సూచికల (కెపీఐ)అమలులో స్పష్టమైన ఫలితాలు ప్రతిబింబించాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ ఆదేశించారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్ ప్రశాంతితో కలిసి శుక్రవారం అధికారులతో కేపీఐ,గోదావరి పుష్కరాల ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షించారు. పుష్కరాల్లో రద్దీ నియంత్రణకు ప్రతి ఘాట్ వద్ద ఏఐ టెక్నాలజీతో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీని ద్వారా ఏఐ సహాయంతో భక్తుల రద్దీని ముందుగానే పసిగట్టి ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కుంభమేళాలో ఈ విధానం విజయవంతమైందని అందుకే గోదావరి పుష్కరాల్లోను అమలు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నగరంలో ఉన్న 1.12 లక్షల గృహాలకు అసెస్‌మెంట్ నెంబర్లు తప్పనిసరిగాఉండాలన్నారు. నీటి కనెక్షన్లు 100 శాతం ఆన్‌లైన్‌లో కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ 99.42 శాతం సాధించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్ఈడీ బల్బులు వినియోగం పెంచాలని , పన్నుల కలెక్షన్ , ఆటో మ్యుటేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. అనంతరం రాజమహేంద్రవరంలో సుమారు మూడుగంటలు నగరంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తొలుత నారాయణపురంలోని గోదావరి పుష్కరాల ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్నూకర్ బిలియర్డ్స్ టేబుల్ టెన్నిస్, చెస్, కేరమ్స్, టాయ్ గన్ షూటింగ్, జిమ్ పరికరాలను పరిశీలించారు. వీలైనంత త్వరగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం కాంచనగర్‌లోని స్పోర్ట్స్ పార్కు, ఆల్‌బ్యాంక్ కాలనీలో యోగా పార్కులను సందర్శించారు. జేఎన్‌రోడ్డులోని స్టోమ్ వాటర్ డ్రెయినేజీ పనులను పరిశీలించారు. నగరంలో ఇప్పటి వరకు 23 కిమీల మేర స్టోమ్ వాటర్ డ్రెయిన్ లైన్లు ఉండగా వాటికి అదనంగా మరో 10 కిమీ మేర నిర్మించాల్సిన అవసరం ఉందని పిన్సిపల్ సెక్రటరీ దృష్టికి కలెక్టర్ తీసుకెళ్లారు.సమగ్రమైన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) రూపొందించి సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. అనంతరం హుకుంపేటలో నూతనంగా నిర్మిస్తున్న 50.6 ఎంఎల్‌డీ సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. డిసెంబరులోపు సీవేజ్ ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. నగరంలో బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగరంలో ముఖ్యమైన కూడళ్లు, ప్రదేశాల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించడానికి ప్రత్యేకమైన డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరు వ్యర్థాలను కాలువలలో వేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గోదావరి బండ్‌రోడ్డులో నిర్మాణంలో ఉన్న రివర్ ఫ్రంట్ పరిశీలించారు. ఇందులో గ్రీనరీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. స్లాటర్ హౌస్, గోకవరం బస్టాండ్ వద్ద మహిళా మార్ట్‌లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకి ప్రత్యేక బ్రాండింగ్ కలగచేసే క్రమంలో అవని అనే పోర్టల్ ద్వారా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంట జేసీ ఎస్ చిన్నరాముడు, అడిషనల్ కమిషనర్ పివి రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జిశైలజవల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎస్ఈలు ఎంసి హెచ్ కోటేశ్వరరావు, జిజిపాండురంగారావు, ఈఈలు మాధవి, రీటా, మదర్సాఅలీ తదితరులు పాల్గొన్నారు.



దొమ్మేరు సొసైటీ వద్ద యూరియాకు రైతుల క్యూ

యూరియా..దయలేదయ్యా!

కొవ్వూరు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గత కొంతకాలంగా యూరియా అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంప్లెక్స్ ఎరువులపై ప్రభుత్వం సబ్సిడీని తీసివేయడం, ఎరువుల ధరలు పెరగడంతో రైతులు యూరియా అధికంగా వాడుతున్నారు. ప్రభుత్వం నానో యూరియా వాడాలని అవగాహన కల్పిస్తున్నప్పటికీ నానో యూరియా స్ప్రే చేయడానికి రైతులు అదనంగా డ్రోన్లను వినియోగించాలి. దానికి అదనంగా ఖర్చు పెరగడంతో యూరియా బస్తాలవైపే ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువుల స్థానంలో యూరియా అధికంగా వాడడంతో కొరత ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు.మరో పక్క జిల్లాకు వచ్చిన యూరియాను లారీలలో లోడ్ చేయడానికి ద్వారపూడిలో కార్మికులు అనాసక్తి చూపడంతో కొవ్వూరు డివిజన్‌కు యూరియా సరఫరా చేయడంలో జాప్యం అవుతుంది. వ్యవసాయాధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టక పోవడంతోనే యూరియా కొరత ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదించి యూరియాను సరఫరాచేసి అన్నదాతలను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

యూరియాకు రైతుల ఆందోళన

తాళ్లపూడి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : మలకపల్లి సొసైటీ వద్ద శుక్రవారం యూరియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. సొసైటీ వద్దకు యూరియా లారీ వచ్చిందని సమాచారం అందిన వెంటనే తిరుగుడుమెట్ట, మల కపల్లి, పెద్దేవం గ్రామాల రైతులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. వెంటనే యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎకరానికి కనీసం మూడు బస్తాల యూరియా అవసరమని.. పంట చేలల్లో మొదటి దఫా మాత్రమే యూరియా వేశామని 10 రోజులైనా రెండో దఫా యూరియా చల్లలేదని రైతుల వాపోయారు. తమకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో కొత్తగా 217 పోలింగ్ కేంద్రాలు : డీఆర్‌వో

రాజమహేంద్రవరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి):బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి రాజకీయ పార్టీలు నిర్ణీత ఫార్మాట్‌లో వివరాలను సమర్పించాలని డీఆర్‌వో టి.సీతారామమూర్తి కోరారు.ఈ మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొత్తగా 217 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిఫారసు చేశామన్నారు.అనపర్తిలో 20, రాజానగరం 22, రాజమహేంద్రవరం సిటీ 22, రూరల్ 42, కొవ్వూరు 36, నిడదవోలు 43, గోపాలపురంలో 32 కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు పంపామ న్నారు. ప్రస్తుత ఓటర్లు 16,22,667 మంది ఉన్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌లో 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూశామన్నారు.



కంటిచూపుతో ల్యాప్‌టాప్‌ను పనిచేయిస్తున్న అనిల్‌బాబు

చేతులు లేవని కలత చెందవద్దు...

కంటిచూపుతో కంప్యూటర్, ల్యాప్‌ట్యాప్‌లతో అద్భుతాలు సృష్టించ వచ్చు. చేతులు లేవని పరీక్ష రాయడానికి మరో వ్యక్తి అవసరం కూడా లేదు. అదే కంటిచూపుతో పరీక్ష రాయవచ్చు. కాళ్లు, చేతులు లేకపోయినా స్విచ్‌లతో పని లేకుండా కంటిచూపుతోనే ఇంట్లోని అన్ని రకాల ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులను వినియోగించుకోవచ్చు. ఇందుకోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణానికి చెందిన పూజారి అనిల్‌బాబు ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ డిజైన్ చేశాడు. ఒక్కసారి ఆ సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే చాలు దివ్యాంగులు తమ కంటిచూపుతోనే ఎన్నో పనులు చేయవచ్చు. అంతేకాదు. కంప్యూటర్ నాలెడ్జ్ పెంపొందించుకుని సాధారణ కుటుంబ అవసరాలకు తగ్గ ఆదాయం కూడా సంపాదించుకోవచ్చంటున్నాడు.

అన్నీ కంటిచూపుతోనే...

దివ్యాంగులకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించిన అమలాపురం విద్యార్థి పూజారి అనిల్‌బాబు

అమలాపురం టౌన్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): అమలాపురం రూరల్ మండలం భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో పూజారి అనిల్‌బాబు పాలిటెక్నిక్ సీఎంఈ గ్రూపులో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన అనిల్ తండ్రి అతడి చిన్నతనంలోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తల్లి మంగ ఎంతో కష్టపడి కుమారుడిని చదివించింది. కంప్యూటర్ విద్యపై ఉన్న మక్కువను గుర్తించి అప్పు చేసి మరీ ల్యాప్‌టాప్ కొనిచ్చింది. అప్పటివరకు సెల్‌ఫోన్‌లో ఎన్నో అద్భుతాలు సృష్టించిన అనిల్ ల్యాప్‌టాప్ రావడంతో రెండేళ్ల కాలంలో పలు నూతన అద్భుతాలను ఆవిష్కరించాడు.

'హెల్ప్ టు డిజైబుల్ పీపుల్'కు ప్రథమ స్థానం

దివ్యాంగులు ఏ ఒక్కరి మీద ఆధారపడకుండా స్వశక్తితో తమ పనులు చేసుకునేలా చేయాలన్న సంకల్పంతో అనిల్‌బాబు హెల్ప్ టూ డిజైబుల్ పీపుల్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశాడు. ఇందుకోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించాడు. దాని ఆధారంగా కంటిచూపుతోనే ల్యాప్‌ట్యాప్, కంప్యూటర్లను పూర్తిస్థాయిలో దివ్యాంగులు వినియోగించుకోవచ్చు. కంటిచూపుతోనే ఫేస్‌బుక్, వాట్సాప్‌లను ఓపెన్ చేయడంతో పాటు యూట్యూబ్‌లో ఏమైనా చూడవచ్చు.

- అక్కడితో ఆగకుండా చేతులు లేనివారు కంటిచూపుతో పరీక్ష రాసే సాఫ్ట్‌వేర్‌ను కూడా రూపొందించాడు. ల్యాప్‌టాప్‌లో కనులు చూసే అక్షరాలు వరుసక్రమంలోకి వచ్చేస్తాయి. దాంతో కేటాయించిన సమయంలో పరీక్ష రాసే అవకాశం కల్పించాడు.
- ఇక దివ్యాంగులు ఇంట్లో ఫ్యాన్లు తిరగడానికి, లైట్లు వెలిగించడానికి, చివరికి టీవీ చూడడంతో పాటు ఎలక్ట్రానిక్ పరికరాలు అన్నింటినీ కంటిచూపుతోనే ఆపరేట్ చేసే సాఫ్ట్‌వేర్ అందరితో ఔరా అనిపించింది.
- వీల్‌చైర్‌కు పరిమితమైన దివ్యాంగుడు బాత్‌రూమ్‌కు వెళ్లాలన్నా, కుడివైపునకు, ఎడమ వైపునకు తిరగాలన్నా కంటిచూపుతో తిరిగేలా సాఫ్ట్‌వేర్‌ను డిజైన్ చేశాడు.
- దివ్యాంగులు ఏ ఒక్కరి మీద ఆధారపడకుండా ఉండాలని అందుకే వారి కోసం ఈ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్టు అనిల్‌బాబు తెలిపాడు. ఈ సాఫ్ట్‌వేర్ జాతీయ స్థాయి ప్రదర్శనలో ప్రథమ స్థానం సాధించింది.





సాఫ్ట్‌వేర్ రూప శిల్పి అనిల్‌బాబు (పైన)
అతడిని అభినందిస్తున్న మంత్రి లోకేశ్ (కింద)



ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్‌లో రూ.1.25 లక్షలు నగదు బహుమతి

భవానీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ఈ నెల 21న ఎంటర్‌ప్రెన్యూర్ సమ్మిట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి విద్యార్థులు 135 ప్రాజెక్టులతో సమ్మిట్‌లో పాల్గొన్నారు. డిప్లొమా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల ప్రదర్శనకు వెళ్లేందుకు అనిల్‌కు దారి ఖర్చులు కూడా లేని పరిస్థితుల్లో ఒకరు చేయి అందించి ముందుకు పంపించారు. విద్యార్థులు ఎన్నో నూతన ఆవిష్కరణలతో 135 ప్రాజెక్టులతో సమ్మిట్‌లో పాల్గొన్నప్పటికీ అనిల్ రూపొందించిన 'హెల్ప్ టు డిజైబుల్ ప్రాజెక్టు ప్రథమస్థానంలో నిలిచింది. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రముఖుల ద్వారా రూ.1.25లక్షల విలువైన చెక్కు అందుకున్నాడు. సమ్మిట్‌లో పాల్గొన్న టాటా ఇన్నోవేషన్ ప్రతినిధుల దృష్టి అనిల్‌పై పడింది. 2024 డిసెంబరు 4న కాకినాడ ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా విద్యార్థులకు జాతీయస్థాయిలో ప్రాజెక్టు ఎక్స్‌పో నిర్వహించారు. అందులో అనిల్ రూపొందించిన డిజైబుల్ పీపుల్ ప్రాజెక్టుకే ప్రథమ స్థానం లభించగా రూ.25వేలు నగదు బహుమతి అందించారు. అత్యుత్తమ ఆవిష్కరణలు చేసిన విద్యార్థులను ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా అమరావతి రప్పించుకున్నారు. అనిల్‌బాబును, అతను రూపొందించిన ప్రాజెక్టులను లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. వినూత్న ప్రాజెక్టుల రూపకల్పనలో ప్రభుత్వం తమ వంతు సాయం అందిస్తుందని ప్రకటించారు. అనిల్‌ను బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఆర్డీవో కె.మాధవి అభినందించారు. దొంగ ఓట్లను అరికట్టేందుకు 'అనిల్ ఓటింగ్ సిస్టమ్'ను అనిల్‌బాబు ఇప్పటికే రూపొందించాడు. సంబంధిత సాఫ్ట్‌వేర్‌ను ఫైనల్ స్థాయికి తీసుకెళ్తున్నానని వెల్లడించాడు. భవిష్యత్తులో దొంగ ఓట్లను అరికట్టేందుకు ఈ సాఫ్ట్‌వేర్ ఎంతగానో దోహదపడుతుందని చెప్పాడు.

సుమంత్ ఆఫీసు పనిపై హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చింది. అయితే బస్ టికెట్ కోసం మన మిత్ర బస్‌ను ఆశ్రయించాడు. క్షణాల్లో ఆర్టీసీ బస్ టికెట్ బుక్ చేసుకున్నాడు. గతంలో ఇలా ఉండేది కాదు... ప్రైవేటు బస్సు ఏజెన్సీలను ఆశ్రయించాల్సి వచ్చేది.



శ్రీదేవి తన ఇద్దరి పిల్లలకు 'తల్లికి వందనం' డబ్బులు తన ఖాతాలో పడ్డాయో లేదో తెలుసుకునేందుకు పలుమార్లు బ్యాంకులకు వెళ్లేది. బ్యాంకు సిబ్బంది ఒక వారంలో పడొచ్చు అని చెప్పేవారు. అయితే పదేపదే బ్యాంకుల చుట్టూ తిరిగే ఓపిక లేని శ్రీదేవి తన మొబైల్‌లో మన మిత్ర వాట్సాప్ నంబర్ సేవ్ చేసుకుని హాయ్ అని టైపు చేసింది. సేవలను ఎంచుకోండి అంటూ రిప్లై మెసేజ్ రావడం, అందులో తల్లికి వందనం సేవల ఆప్షన్ కనిపించడంతో దానిపై క్లిక్ చేసింది. ఆ తర్వాత ఆమె ఆధార్ నంబర్ నమోదు చేయాలని చూపడంతో ఆమె తన ఆధార్ ఎంటర్ చేసింది. వెంటనే తల్లికి వందనానికి సంబంధించిన రూ.26వేలు ఆమె ఖాతాలో జమ అయినట్టుగా మెసేజ్ వచ్చింది.

చూశారా.. సుమంత్, శ్రీదేవిలాంటి వారే కాదు.. ఇలా ఎందరో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ సేవలను వినియోగించుకుంటున్నారు.

అన్నీ ఈ యాప్‌లోనే...

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

- ప్రజా సేవలో.. 'మన మిత్ర'
- 26 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 161 సేవలతో ప్రారంభం
- ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో 500 సేవలు



ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా వాటిని ఇంటి నుంచే పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చింది. 'మన మిత్ర' పేరిట అమలవుతోన్న ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా సేవలు పొందేందుకు, ఫిర్యాదులు చేసేందుకు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ-పౌర సేవలు అందిస్తున్న ప్రభుత్వం వాటిని 700కు పెంచాలని నిర్ణయించింది.


ఈ ఏడాది జనవరిలో 26 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 161 సేవలతో 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభమైంది. తర్వాత సేవలను క్రమంగా పెంచుతూ.. ప్రస్తుతం ఆ సంఖ్య 500కు చేరింది.

ఏయే సేవలు అందుబాటులో అంటే..

- విద్యార్థులకు పరీక్షల హాల్ టికెట్లు, రేషన్ కార్డుల సేవలు, తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ స్టేటస్‌లు తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి.
- పౌరులు ఒక్క క్లిక్‌తో లైసెన్సులు, పన్నులు, బిల్లులు చెల్లించవచ్చు.
- ఆలయాల దర్శనాల బుకింగ్, ఆర్టీసీ టికెట్ బుకింగ్ వివరాలు, పరీక్షల ఫలితాల ఇంటి వద్ద నుంచే తెలుసుకునే అవకాశం కల్పించారు.
- అన్ని శాఖల డేటాను ఆర్టీజీఎస్‌తో ప్రభుత్వం అనుసంధానం చేసింది. ప్రతి ఒక్కరి వ్యక్తిగత సమాచారం ప్రభుత్వం వద్ద ఉంది. దీనిని శాఖల వారీగా 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్‌కు అనుసంధానం చేశారు. క్యూఆర్ కోడ్‌తో ధ్రువపత్రాలు, ఇతర పౌర సేవలు పొందవచ్చు. భవిష్యత్తులో క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నకిలీ, అసలు గుర్తించే సౌలభ్యం అందుబాటులోకి రానుంది.

ఇవి కూడా...

వ్యవసాయ పథకాలు, అన్నా క్యాంటీన్, ఏపీఈడీబీ సేవలు, ఏపీఎస్ఎస్‌డీసీ, పురపాలక, విద్య, ఎనర్జీ సేవలు (బిల్లుల చెల్లింపు, ఫిర్యాదులు), హెల్త్ కార్డు, పరిశ్రమలు, జైలు సేవలు, జీరో పావర్టీ పీ4 సేవలు, పంచాయతీరాజ్, ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం, పోలీసు శాఖ, రెవెన్యూ, మైన్స్, భౌగోళిక సేవలు, క్రీడా ప్రాధికారం, సివిల్ సప్లయిస్, తల్లికి వందనం, టీటీడీ, దేవాలయాల సేవలు, మహిళా, శిశు సంక్షేమ సేవలను ఎంచుకోవచ్చు. వాటి వివరాలను తెలుసుకుని, ఆ సేవలను వినియోగించుకోవచ్చు.




ఇలా చేయాలి...

ప్రభుత్వ వాట్సాప్ నెంబరు 95523 00009ను 'మన మిత్ర' పేరిట మొబైల్‌లో నమోదు చేసుకోవాలి. దానికి హాయ్ అని సందేశం పంపాలి. వెంటనే ఏపీ ప్రభుత్వ లోగోతో రిప్లై మెసేజ్ వస్తుంది. తద్వారా మీకు కావాల్సిన సేవను ఎంపిక చేసుకోవాలి. వెంటనే మీకు వాట్సాప్‌లో ఏఐ ఆధారిత చాట్‌బాక్స్‌లో లభ్యమయ్యే అన్ని ప్రభుత్వ సేవల జాబితా కనిపిస్తుంది. అందులో మీకు కావల్సిన సేవలను ఎంపిక చేసుకోవచ్చు. వాయిస్ కమాండ్‌ను కూడా ఉపయోగించుకోవచ్చు. మీరు కోరుకున్న సేవకు సంబంధించి చాట్ బాక్స్ మరికొన్ని అదనపు వివరాలు అడగవచ్చు. మీ ఆధార్ నెంబరు, మొబైల్ నెంబరు లేదా సర్వీస్ రిక్వెస్ట్ ఐడీ లాంటివి. మీరిచ్చిన వివరాలను ఒక్కసారి తనిఖీ చేసి, తర్వాత అందులో సిస్టం మీకు రియల్ టైం అప్‌డేట్స్ ద్వారా ఒక కన్ఫర్మేషన్ మెసేజ్ పంపుతుంది. చెల్లింపుల కోసం భద్రతతో కూడిన ఒక పేమెంట్ లింక్ పంపుతుంది. మీరు జరిపిన లావాదేవీలకు సంబంధించి డిజిటల్ కాపీ లేదా రసీదును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. చాట్ బాక్స్‌లో ధ్రువీకరణ పత్రాలు, రసీదులు లేదా ఎక్నాలెడ్జ్‌మెంట్ రూపొందించి మీకు అందిస్తుంది.

నేడు పెద్దాపురానికి సీఎం చంద్రబాబు

పర్యటన ఇలా..



సామర్లకోట, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం కాకినాడ జిల్లా పెద్దాపురం, సామర్లకోటలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తల సమావేశం, ప్రజావేదిక సదస్సు, పీ4 సదస్సు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు పర్యటన షెడ్యూల్‌ను సీఎం వ్యక్తిగత కార్యదర్శి ఆర్.కృష్ణకపర్ధి జారీ చేశారు. జిల్లా సమాచార పౌర సంబంధ అధికారి కార్యాలయం నుంచి శుక్రవారం పాత్రికేయులకు విడుదల చేశారు.

- శనివారం ఉదయం 10.10 గంటలకు ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు స్వగృహం నుంచి హెలీకాప్టర్‌లో బయలుదేరతారు.
- 11.00 గంటలకు పెద్దాపురం రోడ్లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుని 10 నిమిషాల పాటు జిల్లా అధికారులను, ప్రజా ప్రతినిధులను, ప్రజలను కలుస్తారు.
- 11.20 గంటలకు అక్కడి నుంచి రోడ్డు మార్గాన ప్రత్యేక వాహనంలో పెద్దాపురం మున్సిపాల్టీలోని పదో వార్డుకు చేరుకుంటారు.
- 11.20 నుంచి 12.00 గంటల వరకూ అక్కడ నిర్మించిన మేజిక్ డ్రైన్ సందర్శన, స్వచ్ఛ రథాల సందర్శన, పారిశుధ్య సిబ్బందికి బీమా సదుపాయం ప్యాకేజీ ప్రారంభ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు.
- 12.00 గంటల నుంచి స్వచ్ఛత ర్యాలీని ప్రారంభించి పాల్గొంటారు.
- 12.25 గంటలకు పెద్దాపురం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంటారు.
- 12.30 గంటలకు ముఖ్యమంత్రి ప్రజావేదిక సదస్సుకు చేరుకుని 1.00 గంట వరకూ రిజర్వ్‌డ్‌గా ఉంటారు.
- మధ్యాహ్నం 1.00 గంటల నుంచి 2.40 గంటల వరకూ అక్కడ ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్‌ను సీఎం సందర్శిస్తారు. అనంతరం ప్రజావేదిక సదస్సులో పాల్గొంటారు.
- 2.40 గంటల నుంచి 2.45 గంటల వరకూ వివిధ వర్గాలకు చెందిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లతో ముమేకం అవుతారు.
- 2.50 గంటలకు సామర్లకోట పూర్ణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన టీడీపీ కార్యకర్తల సమావేశానికి హాజరూ 3.50 గంటల వరకూ సమావేశంలో పాల్గొంటారు.
- 3.50 గంటలకు కళ్యాణ మండపం నుంచి ప్రత్యేక వాహనాల్లో పెద్దాపురంలో హెలీప్యాడ్‌కు 3.55 గంటలకు చేరుతారు.
- 3.55 గంటల నుంచి 4.40 గంటల వరకూ రిజర్వ్‌డ్‌గా ఉంటారు.
- 4.40 గంటలకు హెలీకాప్టర్‌లో అమరావతికి బయలుదేరతారు.
- 5.30 గంటలకు ఉండవల్లిలోని సీఎం స్వగృహంలోని హెలీప్యాడ్‌కు చేరుతారు.

బీసీ హాస్టళ్లలో మెరుగైన విద్యనందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

- బీసీ సంక్షేమశాఖ ఎక్స్‌అఫీషియో సెక్రటరీ సత్యనారాయణ
- ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల బీసీ వెల్ఫేర్ అధికారులు, హెచ్‌డబ్ల్యువోలతో సమీక్ష

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు మంచి ఆహారం అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ ఎస్.సత్యనారాయణ అన్నారు. సెప్టెంబరు 5 నాటికి రాష్ట్రంలోని వసతి గృహాల్లో 244 మంది నాలుగో తరగతి సిబ్బందిని నియమించనున్నట్టు తెలిపారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలోని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు, హెచ్‌డబ్ల్యువోలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ సంక్షేమశాఖలోని హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పనితీరు మెరుగుపర్చుకునేందుకు, వారి పనితీరు తెలుసుకోవడానికి నూతన విధానాన్ని తీసుకొచ్చామన్నారు. విధి నిర్వహణను బట్టి కొన్ని మార్కులు కేటాయిస్తామన్నారు. బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా వెల్ఫేర్ అధికారులు కలెక్టర్లను సంప్రదించి వసతి గృహాల్లో ఉన్న సమస్యలను తెలియజేసి వారి నుంచి నిధులు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూడు నెలలకు ఒకసారి జిల్లాలో సమీక్ష నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ డీసీఎస్ రాజు, ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్ సెక్రటరీ పి.మాధవీలత, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు బి.శశాంక, సత్యరమేష్, వెంకటేశ్వరరావు, ఏబీసీ డబ్ల్యువోలు ముత్యాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాదశ్రీవల్లభుడికి సహస్ర చామంతి పూజ



ప్రత్యేక అలంకారంలో శ్రీపాదశ్రీవల్లభుడు

పిఠాపురం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంలో జరుగుతున్న శ్రీపాదశ్రీవల్లభ జయంతి సప్తాహ మహోత్సవాలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి. సహస్ర చామంతి పూజ నిర్వహించారు. శ్రీపాదుని దివ్య పాదపద్మాలకు ఏకాదశ రుద్రాభిషేకం, దత్తహోమం జరిగాయి. శ్రీపాద శ్రీవల్లభులు, దత్తాత్రేయస్వామి, నృసింహ సరస్వతులను పుష్పాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా ఈవో ఆర్.సౌజన్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కబళించిన మృత్యువు

- గుడ్డిగూడెంలో ట్రాక్టర్ బోల్తా
- ఓ మహిళ మృతి
- మరో ఇద్దరికి తీవ్ర, ఐదుగురికి స్వల్ప గాయాలు





బోల్తా పడిన ట్రాక్టర్, పద్మ(ఫైల్)

గోపాలపురం, 22(ఆంధ్రజ్యోతి): కూలినాలి చేసుకుని వచ్చిన కష్టంతో కుటుంబాన్ని పోషించుకుందామనుకున్న ఆ మహిళను మృత్యువు ప్రమాద రూపంలో కబళించింది. రోజువారి పనుల్లో భాగంగా కూలి పనికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి భర్త, బిడ్డలకు వంట చేసి పెట్టాలనే ఆలోచనతో ట్రాక్టర్‌పై వస్తున్న మహిళ ట్రాక్టర్ తిరగబడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని గుడ్డిగూడెం గ్రామానికి చెందిన సుగ్గనబోయిన పద్మ(40) తనతోపాటు మరో ఏడుగురు మహిళలు కలిసి రోజువారి క్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ట్రాక్టర్‌పై కూలిపనికి వెళ్లారు. పని ముగించుకుని సాయంత్రం సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ ప్రమాదవశాత్తు తిరగబడడంతో పద్మ అక్కడికక్కడే మృతి చెందింది. తనతో పాటు ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలు కాగా మరో ఐదుగురికి స్వల్పగాయాలయ్యాయి. వీరిని హుటాహుటిన గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ మనోహర్, దేవరపల్లి సీఐ నాగేశ్వరనాయక్‌లు పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయాల్సి ఉంది.

బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా దత్తు

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా రాజమహేంద్రవరానికి చెందిన సీనియర్ నాయకుడు బొమ్ముల దత్తును నియమిస్తూ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.దత్తు గతంలో పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చేశారు. ఆ తర్వాత ఎలాంటి పదవి దక్కలేదు. అయినా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గానే పాల్గొనేవారు. అలాగే బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్ష పదవి మరోసారి రొంగల గోపిశ్రీనివాస్‌కు దక్కింది.

యోగా కోర్సులకు దరఖాస్తుల గడువు పెంపు

దివాన్‌చెరువు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ద్వారా కానవరంలోని శ్రీరాపర్తిరామ యోగా సంస్థలో పీజీ డిప్లమో ఇన్ యోగ, యోగా సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశాలకు ఈనెల29 వరకూ గడువు పొడిగించామని ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్సైట్‌ను లేదా 73823 08440 నెంబరును సంప్రదించాలన్నారు. కౌన్సెలింగ్ ప్రకియ విశ్వవిద్యాలయం ప్రవేశాల డైరెక్టర్ ఆచార్య పి.ఉమామహేశ్వరీదేవి నిర్వహిస్తారన్నారు.

సదస్సు లక్ష్యాలను సమాజంలోకి తీసుకెళ్లాలి



సదస్సులో సర్టిఫికెట్లు అందుకున్న పరిశోధకులు

నన్నయలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

దివాన్‌చెరువు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సదస్సులోని కీలక విషయాలను, లక్ష్యాలను సమాజంలోకి తీసుకు వెళ్లాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యాకళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.సుబ్బారావు అన్నారు. నన్నయ వర్శిటీ విద్యా కళాశాల ఆధ్వర్యంలో గిరిజన ప్రాచీన విజ్ఞాన పరిరక్షణ భవిష్యత్ తరాలకు చేర్చడం అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది.. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుబ్బారావు మాట్లాడుతూ సదస్సుకు సంబంధించిన అంశాలపై 65 మంది పరిశోధన పత్రాలు సమర్పించారన్నారు. అందులో 40 ఉత్తమ పరిశోధన పత్రాలతో పుస్తకాన్ని ముద్రించామన్నారు. సదస్సు కన్వీనర్ ఆర్ఎస్ వరహాలదొర మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువ మంది గిరిజనులు ఉన్న దేశాలలో భారత్ రెండో స్థానంలో ఉందన్నారు. గిరిజన థింసా నృత్యం అందరూ ఐక్యతగా ఉన్నారనే సంకేతాన్ని సుఖదుఃఖాలను సమానంగా ఇస్తుందన్నారు. ముగింపు సమావేశానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 23 మంది పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు మంత్రి మదన్‌మోహన్ చేసిన నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పరిశోధకులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో సమన్వయకర్త ఆర్.సాంబశివరావు, ఎం.గోపాలకృష్ణ, జి.ఎలీషాబాబు, జె.రాజమణి, వి.రామకృష్ణ, ఎస్.సుజాత, కె.ఎస్.ఆర్.రాజేశ్వరీదేవి పాల్గొన్నారు.



మదన్‌మోహన్ నృత్యప్రదర్శన

ముంపులోనే కోనసీమ

వరద నీటిలో లంక గ్రామాలు

ఆందోళనలో రైతులు

ఆలమూరు/పి.గన్నవరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వరద ఉధృతి కారణంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని పలు గ్రామాల్లో ఇంకా ముంపు నీటిలోనే ఉండిపోయాయి. ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం వద్ద ఇటీవల నిర్మించిన కాజ్‌వే గోదావరి వరద ఉధృతికి కొట్టుకుపోయింది. అధికారులు కాజ్‌వేను పరిశీలించి తోకలంకకు రాకపోకలు సాగించే విధంగా నాటుపడవలు ఉండడంతో తగుజాగ్రతలు తీసుకోవాలని సూచించారు. లంక గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలకు వరదనీరు చేరుకుంది. అలాగే పి.గన్నవరం మండలంలోని బూరుగులంక నదీపాయ ఉధృతంగా ప్రవహించడంతో హైలాండ్‌పై ఉన్న ఉడిమూడిలంక, పెదపూడిలంక, అరిగెలవారిపేట, బూరుగులంక గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనకాయలంక కాజ్‌వే పూర్తిగా జలదిబ్బంధంలో ఉండడంతో లంక గ్రామంలోని ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులు సైతం పడవలపైనే ఇవతలి ఒడ్డుకు చేర్చుకుంటున్నారు. అలాగే జిల్లాలోని పలుగ్రామాల్లో ఉద్యానపంటలు ముంపులో ఉన్నాయి. దీంతో తమకు నష్టం తప్పదని రైతులు ఆవేదన చెందుతున్నారు.


అంతర్వేది: వరద నీటితో మునిగిసిన సఖినేటిపల్లి వంతెన


కూనవరం - వరరామచంద్రపురం మండలాల నడుమ శబరి, గోదావరి నది సంగమం


కోటిపల్లిలో మత్స్యకార కాలనీలోకి చేరిన వరద నీరు


పి.గన్నవరం మండలం గంటిపెదపూడి ఏటిగట్టు దిగువున వరదనీటిలో రైతుల కష్టాలు


ఐ.పోలవరంలో ఎదుర్లంక బ్రిడ్జి వద్ద వరద


పి.గన్నవరం మండలం చాకలిపాలెం వద్ద కనకాయలంక కాజ్‌వే వద్ద పడవపై రాకపోకలు, ఉడిమూడి ఏటిగట్టు దిగువున వరద నీటిలో నివాసాలు




ముమ్మిడివరం మండలం లంకాఫ్ ఠాణేలంకలో మునిగిన పూరిపాకలు

చింతూరులో తగ్గని ఉధృతి

చింతూరు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా చింతూరు డివిజనులో శబరి, గోదావరి ఉధృతి కొనసాగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి శుక్రవారం ఉదయం 4 గంటలకు 50.10 అడుగుల మేర ప్రవహించి సాయంత్రం 6 గంటలకు 43.90 అడుగులకు చేరుకుంది. సాయంత్రం 6 గంటలకు చింతూరు వద్ద శబరి 38 అడుగులు, కూనవరం వద్ద గోదావరి 49 అడుగుల మేర ప్రవహిస్తోంది. దీంతో చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం మండలాల్లో వరద ఉధృతి యథాస్థితిగా ఉంది. దీంతో లోతట్టు వాసులు నిత్యావర వస్తువుల కోసం ఇక్కట్లు పడుతున్నారు. తమకు త్వరగా పరిహారం, పునరావాసం కల్పించి ఇక్కడ నుంచి తరలించాలని పోలవరం నిర్వాసితులు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. కూనవరం మండలంలో పర్యటించిన అల్లూరి సీతారామరాజు కలెక్టర్ దినేష్‌కుమార్‌కు బాధితులు తమ ఇబ్బందులపై మొరపెట్టుకున్నారు.

వరద ఉధృతిని పరిశీలించిన ఏలూరు రేంజ్ ఐజీ

ధవళేశ్వరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి వరద ఉధృతిని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ పరిశీలించారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిషోర్, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, రాజమహేంద్రవరం దక్షిణ మండలి డీఎస్పీ భవ్యకిషోర్‌తో కలిసి బ్యారేజ్‌పైకి చేరుకుని పరిశీలించారు. ఇరిగేషన్ జేఈఈ రాధాకృష్ణ వరద పరిస్థితిని వివరించారు. ధవళేశ్వరం సీఐ గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ధవళేశ్వరం వద్ద నీటి మట్టం శుక్రవారం రాత్రి 7 గంటలకు 14.20 అడుగులకు చేరుకోగా 13,48,226 క్యూసెక్కులు దిగువకు ప్రవహిస్తుంది.


కాటన్ బ్యారేజ్‌పై వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఐజీ

శ్రావణ లక్ష్మి నమోస్తుతే..


సత్యదేవుడి ఆలయంలో వరలక్ష్మి వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు


పాదగయలో శ్రావణ లక్ష్మి


వరలక్ష్మివ్రతం ఆచరిస్తున్న ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పద్మజ, మహిళలు

రత్నగిరిపై ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు

తరలివచ్చిన 10వేలమంది మహిళలు

అన్నవరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): చివరి శ్రావణ శుక్రవారం కావడంతో కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఇందుకు విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 10 వేలమంది మహిళలు హాజరుకాగా 4ప్రత్యేక మండపాల్లో 3 బ్యాచ్‌లుగా వ్రతాలు నిర్వహించారు. ఉదయం 8గంటలకు నిత్యకల్యాణమండపంలో ఈ వో వీర్ల సుబ్బారావు దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రా రంభించారు. ప్రత్యేక వేదికపై సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లను.. మరో వేదికపై వరలక్ష్మిదేవిని ఆశీనులు గావించి పండితులు గణపతిపూజతో కార్యక్రమం ప్రా రంభించారు. అమ్మవారికి విశేష పూజల అనంతరం మహిళలతో పసుపు, కుంకుమలతో అష్టోత్తరశతనామాలతో ఆచరింపచేశారు. అనంతరం వరలక్ష్మి వ్రతకథను శ్రావ్యంగా వివరించారు. మహిళలకు దేవస్థానం ఆ ధ్వర్యంలో అమ్మవారి రాగిప్రతిమ, రవికలవస్త్రం, ప్ర సాదం ప్యాకెట్టు ఉచితంగా పంపిణీ చేశారు. వ్రతం అనంతరం భక్తులకు ప్రత్యేకదర్శనం, ఉచిత అన్నప్రసాద వితరణ చేపట్టారు. దశాబ్దంగా ఈ వ్రతాలు ప్రతీ ఏటా చేపడుతున్న ఈ ఏడాది విచ్చేసిన మహిళలు మునుపెన్నడూ రాలేదనే చెప్పాలి. ఉదయం 8 ప్రారంభమైన వ్రతాలు మధ్యాహ్నం 2గంటల వరకు నిరంతరాయంగా జరిగాయి. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈవో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సిబ్బంది సమష్టి కృషితో కార్యక్రమం విజయవంతమైందని ఈవో పేర్కొన్నారు.




వరలక్ష్మి పూజా క్రతువు నిర్వహిస్తున్న పండితులు, జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఈవో దంపతులు

పాదగయలో వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

మహిళలకు పవన్ పంపిన 14వేల చీరల అందజేత

పిఠాపురం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పాదగయ క్షేత్రంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలు వైభవంగా జరిగాయి. అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి పేర్లతో ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 5 బ్యాచ్‌లుగా వ్రతాలు జరిపించారు. దత్తాత్రేయ మండపం, సరస్వతీదేవి మందిరం సహా ఆలయ ప్రాం గణంలో మహిళలు వ్రతాలు ఆచరించారు. వేదపండితులు, ఘనాపాఠీల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా శ్రావణ లక్ష్మికి పూజలు జరిగాయి. భక్తులకు కొబ్బరికాయ, గాజులు, పసుపు, కుంకు మ, అరటి పళ్లు, పువ్వులు, పూజా సామగ్రి, చీర, రవిక, వరలక్ష్మి రూపు, ప్రసాదం ప్యాకెట్లు పంపిణీ చేశారు. క్షేత్రంలో వస్తున్న సంప్రదాయం, ఆనవాయితీకి అనుగుణంగా చీరలు, పసుపు, కుంకుమ, గాజులను ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్‌కల్యాణ్ సమకూర్చారు. 14వేల చీరలను పవన్ సమకూర్చారు. వీటిని భక్తులకు జనసేన ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగమణి సతీమణి కొణిదెల పద్మజ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, జనసేన పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు అందజేశారు. మహిళలతో పాటు పద్మజ వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.



చీరలు అందుకున్న మహిళలు


ఓఎన్‌జీసీ గ్యాస్ పైప్‌లైన్ లీక్

40 అడుగుల మేర ఎగిసిపడిన మంటలు

ఆహుతైన మడ అడవులు

యానాం/ఐ.పోలవరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): యానాం, కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం భైరవపాలెం వద్ద సరిహద్దు ప్రాంతంలో సముద్రం నుంచి గోదావరి మీదుగా వెళ్లే ఓఎన్‌జీసీ గ్యాస్ పైప్‌లైన్ లీక్ అవ్వడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో ఒక్కసారిగా ఆకాశం ఎరుపెక్కింది. సుమారు 40అడుగుల మేర మంటలు ఎగిసిపడంతో స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. శుక్రవారం తెల్లవారు జామున 2.30గంటలకు జరిగిన ఈ సంఘటన అందరిని ఉలిక్కిపడేలా చేసింది. స్థానికులు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావుకు ఫోన్లో సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ఓఎన్‌జీసీ, యానాం పరిపాలనాధికారి, పోలీసులతో మాట్లాడి సంఘటన ప్రాంతానికి వెళ్లాలని సూచించారు. ఓఎన్‌జీసీకి చెందిన సేఫ్టీ అధికారులు పైప్‌లైన్ నుంచి వచ్చే గ్యాస్‌ను సముద్రంలోనే వాల్ మూసివేయడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే చమురు సంస్థల అధికారుల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉండాలని మల్లాడి అన్నారు. సంఘటనా ప్రాంతం సమీపంలోని మడ అడవులు అగ్నికి ఆహుతయ్యాయి. మంటలు ఐలాండ్-3 పైప్ నుంచి ఐలాండ్-2 పైప్‌లైన్‌కు వ్యాపించడంతో సుమారు 3 కిలోమీటర్ల మేర చెట్లు, మొక్కలు కాలి బూడిదయ్యాయి. అయితే ప్రమాదం ఏ విధంగా జరిగిందే అనేది చమురుసంస్థలకు చెందిన అధికారులే తేల్చాసి ఉంది. ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్, గూటం శివగణేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థాని దినేష్, మెల్లం శ్రీనివాస్ బృందం సంఘటన ప్రాంతాన్ని సందర్శించారు. అర్థాని దినేష్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన జరిగిందన్నారు. గత సెప్టెంబరు 21న పైప్‌లైన్ లీక్ అయినప్పుడే చర్యలు తీసుకోవాలని కోరితే తూతూమంత్రంగా రక్షణ చర్యలు చేపట్టారని, అందువల్ల ఈరోజు ఈ పరిస్థితి వచ్చిందని ఇప్పటికైనా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. గ్యాస్ పైప్‌లైన్ లీక్ అవ్వడం వల్ల చేపలు చనిపోతున్నాయని భైరవపాలెం, గాడిమొగ మత్స్యకారులు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు విన్నవించారు.


గ్యాస్ లీకై వస్తున్న మంటలు, లీకైన ప్రాంతంలో పొంగుతున్న నీరు



దేవదాయ శాఖలోనే శ్రీవారాహి అమ్మవారి ఆలయం

కాకినాడ రూరల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం కొవ్వూరులోని శ్రీవారాహి అమ్మవారి ఆలయాన్ని దేవదాయ, ధర్మదాయ శాఖ ఇటీవల స్వాధీనం చేసుకోవడంపై పూర్వపు ఆలయ నిర్వాహకురాలు కె.ప్రసన్నరాణి పద్మలక్ష్మి హైకోర్టులో కేసు వేశారు. అయితే పిటీషన్‌పై విచారించిన కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. శ్రీవారాహి అమ్మవారికి ప్రసన్నరాణి పద్మలక్ష్మి పూజలు మాత్రమే చేసుకోవచ్చని, ఆలయానికి సంబంధించిన ఇతర వ్యవహారాలన్నింటినీ దేవదాయ శాఖ చూసుకుంటుందని కోర్టు తీర్పులో పేర్కొన్నట్టు ఆలయ ఇన్‌చార్జి ఈవో ఆర్.సౌజన్య తెలిపారు. అదే విధంగా ఇప్పటి వరకూ ఆలయానికి వచ్చిన దాతల చందాలు, ఆదాయ, వ్యయాలకు సంబంధించిన బ్యాంకు రికార్డులను సమర్పించాలని కోర్టు ఆదేశించిందని ఈవో పేర్కొన్నారు.

ఇంట్లో 38 గ్రాముల బంగారం, నగదు చోరీ

అంబాజీపేట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో దొంగలు పడి బంగారం, నగదు అపహరించుకుపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు మలుపు శివారు రావులమ్మ పానాటంకు చెందిన మాదే ప్రసాద్ భార్య బేబికి అనారోగ్యం కారణంగా ఆమె కుమార్తె అనిత తల్లిని గురువారం అమలాపురంలో ఓ ఆసుపత్రికి తీసుకెళ్లింది. ఆసుపత్రిలో బేబిని చికిత్స నిమిత్తం ఉంచి శుక్రవారం ఉదయం అనిత ఇంటికి వచ్చింది. ఇంటి తలుపులు తీసి ఉండడాన్ని గమనించి లోపలికి వెళ్లి చూడగా 38 గ్రాముల బంగారం, నగదు అపహరించుకుపోయిన్నట్టు గుర్తించింది. దీంతో అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కె.చిరంజీవి పేర్కొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న

కాకినాడ ఆర్డీవోకు తీవ్ర అస్వస్థత


సామర్లకోట ఏరియా ఆసుపత్రిలో ఆర్డీవో మల్లిబాబుకు చికిత్స నిర్వహిస్తున్న వైద్యులు

ఆసుపత్రిలో చేరిక

సామర్లకోట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): సామర్లకోటలో సీఎం పర్యటన ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు అమల, వరలక్ష్మి, కిరణ్ ప్రాథమిక చికిత్స నిర్వహించి శ్వాస తీసుకోవడం కష్టంగా ఉండడంతో ప్రభుత్వ అంబులెన్స్‌లో కాకినాడ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సామర్లకోటలో వివిధ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్‌తో పర్యవేక్షిస్తుండగా బీపీ లెవెల్స్ పడిపోవడం, షుగర్ లెవల్స్ కూడా తగ్గడంతో కళ్లు తిరుగుతున్నట్టు సిబ్బందికి తెలియజేశారు. దీంతో సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి ఆర్డీవో కారులో తీసుకువెళ్లగా తీవ్ర అస్వస్థతకు లోనై కుప్పకూలారు. సమాచారం తెలుసుకున్న పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప సీఎం సభా ఏర్పాట్ల నుంచి సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి చేరుకుని వైద్యులతో ఆర్డీవో ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం అంబులెన్స్ వెంట కాకినాడ ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. మరో 2 రోజుల వరకూ ఐసీయూలో ఉంచి చికిత్స నిర్వహించడం ద్వారా అబ్జర్వేషన్‌లో ఉంచనున్నట్టు వైద్యులు తెలిపారు.

‘స్వీట్’ విష్!

మామిడికుదురు (ఆంధ్రజ్యోతి) సినీ నటుడు చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం అప్పనపల్లిలో 140 కిలోలు గల 70 రకాల స్వీట్లతో మెగాస్టార్ అని రాసి అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.



పిచ్చి కుక్క స్వైర విహారం

ఏవీనగరంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

తొండంగి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి మండలం ఏవీనగరం గ్రామంలో శుక్రవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఐదుగురిని తీవ్రంగా గాయపరిచింది. గ్రామానికి చెందిన మడికి పేరంటాలు (55), కొంజర్ల భవిష్య(5), గొలుసు కృష్ణవేణి (30), నన్ని శివ(10), కుక్కా అభిరామ్ (5)ను కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ తరలించారు. వారితో పాటు మరో రెండు గేదె దూడల్ని కూడా గాయపరిచింది. వారిని కరిచిన కుక్క గ్రామంలోని వీధుల్లో తిరుగుతుండడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. మూకుమ్మడిగా దానిని పొలాల వైపు వెళ్లగొట్టారు. గ్రామంలోని పిల్లలు, వృద్ధులు భయానికి గురయ్యారు. గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలను కట్టడి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని మాజీ ఎంపీపీ యనమల కృష్ణ కోరారు.


పిచ్చికుక్క దాడిలో గాయపడ్డ బాలుడు

రాజమహేంద్రవరం

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి


పీ4 అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల

పీ4 అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే బత్తుల

రాజానగరం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పీ4 అధికారులు, సిబ్బందితో ఆయన శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యాలను వేగంగా చేరుకోవడానికి పీ4 కార్యక్రమానికి రూపకల్పన చేసిందన్నారు. ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రజలు, ప్రైవేట్ రంగం, సామాజిక సంస్థలు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం వహిస్తాయన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, తాగు, సాగు నీరు, రోడ్లు, డ్రైనేజీలు వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఘనంగా సొసైటీ కమిటీల ప్రమాణ స్వీకారం


వేమగిరి సొసైటీ కమిటీని అభినందిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

కడియం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కడియం మండలంలో కడియం, వేమగిరి, మురమండ, కడియపులంక సహకార సొసైటీల త్రిసభ్య కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఆయా సొసైటీల వద్ద శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. కడియపులంకలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ సోము వీర్రాజు హాజరయ్యారు. వేమగిరి సొసైటీ ఛైర్మన్‌గా వెలుగుబంటి వెంకటాచలం(నాని), సభ్యులుగా పితాని శివరామకృష్ణ, పల్లెపు మూర్తి, కడియం సొసైటీ ఛైర్మన్‌గా వెలుగుబంటి రఘురామ్(నాని), సభ్యులుగా ముద్రగడ సుధ, తెమ్మెద వరహాలరాజు, మురమండ సొసైటీ చెర్మన్‌గా వట్టికూటి జానకీరామ్(దత్తుడు),సభ్యులుగా తూము శ్రీను, అన్నందేవుల వీరభద్రరావు, కడియపులంక సొసైటీ ఛైర్మన్‌గా గట్టి నర్సయ్య,సభ్యులుగా కొ టికలపూడి వెంకటేశ్వరరావు, అంజూరి వెంకటరామారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ వైద్యవిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్‌లు మోసిగంటి సత్యవతి, అన్నందేవుల చంటి, మారిశెట్టి పద్మావతి, చెక్కపల్లి మురళీకృష్ణ, నాయకులు మార్గాని సత్యనారాయణ, ప్రత్తిపాటి రామారావుచౌదరి, దేవళ్ల రామ్మోహనరావు, ఏఎంసీ ఛైర్మన్ మార్ని వాసు, బోడపాటి గోపి, వాసిరెడ్డి రాంబాబు, గట్టి సుబ్బారావు, పాతూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బనకచర్లపై కావాలనే దుష్ప్రచారం


పుష్కరాల రేవులో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసు

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బనకచర్లపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. గోదావరి వరద పరిస్థితిని శుక్రవారం ఇరిగేషన్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి స్థానిక పుష్కరాల రేవు వద్ద పరిశీలించారు. గోదావరి నీటి మట్టం పెరుగుతుండడంతో ప్రజలు గోదావరిలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్, ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ప్రమాదకర ప్రదేశాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో సమృద్ధిగా తాగునీరు సరఫరా చేయాలన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుంచి వచ్చి వృథాగా సముద్రంలో లక్షల క్యూసెక్కుల నీటిని ఏపీలో బనకచర్ల ప్రాజెక్టుతో వినియోగించుకోవాలని మంత్రి నారా లోకేశ్ ఆలోచన అని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఏపీకి సాగు, తాగునీరంది పరిశ్రమలకు ఉపయోపడుతుందన్నారు. తద్వారా రాష్ట్రంలో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కాశి నవీన్‌కుమార్, వై.శ్రీను, యిన్నమూరి దీపు, మాటూరి రంగారావు, శెట్టి జగదీష్, నల్లం శ్రీను, నిమ్మలపూడి గోవింద్, బుడ్డిగ రవి, సప్పా వెంకటరమణ పాల్గొన్నారు.

'సారథ్యం'ను విజయవంతం చేయండి


తూర్పుగోనగూడెంలో ఎమ్మెల్సీ సోముతో బీజేపీ నాయకులు

ఎమ్మెల్సీ సోము వీర్రాజు

రాజానగరం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): బీజేపీ సెప్టెంబరు 1న నిర్వహించే సారథ్యం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మండలంలోని నామవరం, కొండగుంటూరు, యర్రంపాలెం,భూపాలపట్నం, చక్రద్వారబంధం, తూర్పుగోనగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా తూర్పుగోనగూడెం గ్రామానికి చెందిన యువకులు బీజేపీలో చేరారు. వారికి సోము పార్టీ కండువాలను మెడలో వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, మండలాధ్యక్షుడు ఆళ్ల శివనాగరాజు, మోది సత్తిబాబు, అడబాల గణపతిరావు రేలంగి శ్రీదేవి పాల్గొన్నారు.

తంటికొండలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు


వెంకన్న ఆలయం వద్ద మహిళల సామూహిక వరలక్ష్మి వ్రతాలు

గోకవరం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): తంటికొండ గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంపై శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా చేపట్టిన ఈ వ్రతాలకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 500 మంది మహిళలు హాజరు కాగా వారందరికీ పూజా సామగ్రిని దేవస్థానం తరుపున ఉచితంగా అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం జరిపారు.కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర, బొట్టా రామకృష్ణ, చింతల నాగు, చప్పిడి వెంకటరాజు, మల్ల అమ్మాజీ, సుం కర వీరమణి, ఏగి దుర్గ, పసుమర్తి మరిడిరాజు పాల్గొన్నారు.

పర్యావరణ హిత రవాణా వ్యవస్థకు సమష్టి కృషి

రాజానగరం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): పర్యావరణ హితమైన రవాణా వ్యవస్థకు సమష్టిగా కృషి చేద్దామని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం(జీజీయూ)ఉపకులపతి యు.చంద్రశేఖర్ అన్నారు. జీజీయూలోని ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏఐసీటీఈ అటల్ పథకంలో వాణీ కార్యక్రమంలో వాహనాల్లో ప్రత్యామ్నాయ ఇంధనంగా హైడ్రోజన్ ప్రాముఖ్యతపై శుక్రవారం ప్రారంభమైన సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం కన్వీనర్ వి.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సభలో వీసీ మాట్లాడుతూ హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికత సాంప్రదాయ ఫాసిల్ ఇంధనాలకు ప్రత్యామ్నాయమన్నారు. కార్యక్రమంలో ప్రొవైస్ ఛాన్సలర్ కేవీబీ రాజు, రిజిస్ట్రార్ పీఎంఎంఎస్ శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, డీన్లు ఎన్.లీలావతి, బి.ప్రభాకరరావు, కోఆర్డినేటర్ అరుణ పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన

సీతానగరం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): శక్తి యాప్‌పై సీతానగరం బస్టాండ్ వద్ద విద్యార్థినులకు కానిస్టేబుల్ శ్రీనివాసరావు అవగాహన కలిగించారు. విద్యార్థినులందరూ శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, అత్యవసర సమయంలో ఆ యాప్ ఓపెన్ చేసి ఎస్‌వో ఎస్‌ను ఐదు సార్లు నొక్కితే సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు చేరడమే కాకుండా ఆపదలో ఉన్న వారి వద్దకు వెంటనే శక్తి టీమ్ వచ్చి సహాయం చేస్తుందని, అందరూ శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అయితే ఆ విద్యార్థుల వద్ద సెల్‌ఫోన్లు లేకపోవడంతో డౌన్‌లోడ్ చేయలేకపోయారు. ప్రతి విద్యార్థి శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

సంతానలక్ష్మిగా మహాలక్ష్మమ్మ



అనపర్తి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): అనపర్తిలోని శాంతిపురం వీధిలో మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో శుక్రవారం అమ్మవారు సంతాన లక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసింది.

25న రంగంపేట సర్వసభ్య సమావేశం

గోకవరం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 25న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గోవిందు శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు ఎంపీపీ సుంకర శ్రీవల్లి అధ్యక్షత జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో పేర్కొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ
- మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు
- పలుచోట్ల సేవా కార్యక్రమాలు


దొడ్డిగుంటలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

కోరుకొండ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): నేటి యువత పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి సేవా దృక్పథాన్ని అలవర్చుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. కోరుకొండలో శుక్రవారం సాయంత్రం మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల, ఆయన సతీమణి వెంకటలక్ష్మి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ స్థాపించి ఎందరికీ రక్తదానం, కంటి చూపు అందించిన మహానుభావుడు చిరంజీవి అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ముక్కా రాంబాబు, బదిరెడ్డి దొర, అడపా శ్రీనివాస్, అడ్డాల శ్రీనివాస్, సర్పంచ్‌లు లక్ష్మీసరోజ, జాజుల రాము, నాయకులు తాటికొండ శ్రీను, బుజ్జి పాల్గొన్నారు.బూరుగుపూడి రామాలయం సెంటర్‌లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సొసైటీ ఛైర్మన్ కంటే నాగ కేశవరావు, పోలేపల్లి రామారావు, బీవీవీ సత్యనారాయణ, బుజ్జి పాల్గొన్నారు.

రంగంపేట: మండలంలోని దొడ్డిగుంట గ్రామంలో చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మొక్కలను నాటి తరువాత స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్యశిబిరం, రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడారు. కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడికి నూటికి రెండు వందల శాతం ఉదాహరణ చిరంజీవి అన్నారు. అనంతరం రక్తదాతలను అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. కాగా సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 30 మంది రక్తదానం చేశారు. రాజమండ్రి శ్రీకర హాస్పటల్ వైద్యులు 168 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. శ్రీగౌతమీ నేత్రాలయం వైద్యులు 160 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 25 మందికి ఆపరేషన్లు అవసరమన్నారు. వీరికి త్వరలో ఉచితంగా అపరేషన్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆళ్ల గోవిందు, నీలపాల త్రిమూర్తులు, ఎలుగుబంటి సత్తిబాబు, ఎం.సాయిరామ్, గిరజాల సత్తిబాబు, రావాడ నాగు, కొండేపూడి నాని పాల్గొన్నారు.

కడియం: మండలంలోని బుర్రిలంక గ్రామంలో చిరుసేవాసమితి అధ్యక్షుడు గెడ్డం శివ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్సీ సోము వీర్రాజు విచ్చేసి కేకు కట్ చేశారు. పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు అందజేశారు. స్వీట్లు పంచారు. కార్యక్రమంలో సర్పంచ్ మారిశెట్టి పద్మావతి రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ జనసేన అధ్యక్షులు వై.శ్రీను, చిరుసేవాసమితి మిత్ర బృందం పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సిటీ: మెగాస్టార్ చిరంజీవి అభిమాని, ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పడాల శ్రీనివాసు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో పలు సేవా కార్యక్రమాలు చేశారు. స్థానిక కంబాల చెరువు చిరంజీవి బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ చల్లా శంకర్రావు, సీసీసీ ఎండీ పంతం కొండలరావు, బీజేపీ రాజానగరం ఇన్‌చార్జి వీరన్నచౌదరి, జనసేన నగర అధ్యక్షుడు వై.శ్రీను ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ద్విచక్రవాహనదారులకు హెల్మెట్లు, పలువురికి గొడుగులు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లలితానగర్ ఫ్రెండ్స్ సర్కిల్ నామని వాసు, సబ్బెళ్ల సత్యనారాయణ, రాము, పడాల వెంకటేష్ మిత్ర బృందం, పడాల యూత్ సభ్యులు, సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ వైవీడీ ప్రసాద్, అచ్చిరెడ్డి వాసు బి.నాగముత్యం, స్వతంత్ర ఆటో స్టాండ్ అధ్యక్షుడు వాసు, దేశినేని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


బుర్రిలంకలో పేదలకు వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ వీర్రాజు


రాజమహేంద్రవరంలో హెల్మెట్లు పంపిణీ చేస్తున్న చల్లా

రోడ్డు ఆక్రమణలను తొలగించండి

అనపర్తి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): అనపర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీబీఆర్ విద్యా సంస్థల ప్రాంగణంలో పెడపర్తి-రాజానగరం రోడ్డుపై ఉన్న ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలని తహశీల్దార్ అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం తహశీల్దార్ ఆధ్వర్యంలోని అధికారులు ఆక్రమణలపై జీబీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.పెద అబ్బాయిరెడ్డికి నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన రీసర్వే ప్రకారం, రాజానగరం రోడ్డు అభివృద్ధిలో భాగంగాను కళాశాల యాజమాన్యం చేసిన ఆక్రమణలను గుర్తించామని, వారిని స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని నోటీసులు జారీ చేశామని, లేకుంటే నిబంధనలకు అనుగుణంగా ఆక్రమణల తొలగింపు తామే చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంట ఎంపీడీవో ఎం.రామకృష్ణారెడ్డి, ఆర్అండ్‌బీ జేఈ రాంబాబు, వీఆర్‌వోలు, సర్వేయర్లు తదితరులున్నారు.

కోఆపరేటివ్ బ్యాంకులు సేవలను విస్తృతం చేయాలి

జాంపేట కోఆపరేటివ్ బ్యాంక్ శత వార్షిక ఉత్సవాలకు ఎమ్మెల్యే నల్లమిల్లి శ్రీకారం


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కోఆపరేటివ్ బ్యాంకులు చిరు వ్యాపారులు, రైతులకు అందిస్తున్న సేవలను విస్తృతం చేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తిలోని జాంపేట కోఆపరేటివ్ బ్యాంక్ శత వార్షికోత్సవ, అనపర్తి శాఖ తొమ్మిదో వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 99 సంవత్సరాల క్రితం చిన్న బ్యాంకుగా ప్రారంభమైన జాంపేట బ్యాంకు నేడు 13 బ్రాంచిలతో సేవలందిస్తోందన్నారు. పాలకవర్గం, సిబ్బంది చేస్తున్న కృషితో అనపర్తి బ్రాంచి మంచి వ్యాపారాన్ని ఆర్జిస్తోందన్నారు. ఈ ఏడాది రూ.92 లక్షల లాభాలను సాధించడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి శత వార్షిక ఉత్సవాలను ప్రారంభించారు. అనపర్తి బ్రాంచిలోని సీనియర్ సిటిజన్లయిన రెడ్డి రామ్మోహనరావు, బళ్లా శేషంరాజు, వీవీ శ్రీనివాసరెడ్డిలను సత్కరించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఛైర్మన్ బొమ్మన జయకుమార్, వైస్ ఛైర్మన్ రొబ్బి విజయశేఖర్, డైరెక్టర్లు జామిశెట్టి గాంధీ, ప్రసాదుల హరినాద్, ద్వార పార్వతి సుందరి, మహతి లక్ష్మణరావు, బ్రాంచి మేనేజర్ ఎం.పద్మప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

సారా వ్యాపారాలు మానుకోకుంటే పీడీ యాక్ట్

- 15 గ్రామాల్లో విక్రయాలు
- వాటిని సారా రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ఇతర జిల్లాల నుంచి అధికారులు, సిబ్బంది అదనపు కేటాయింపు
- ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ బాలాజీ

కోరుకొండ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కోరుకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సారా వ్యాపారులపై ఉక్కుపాదం మోపేందుకు రంగం సిద్ధమైందన్నారు. సారా అమ్మకాలు, రవాణా, ఉత్పత్తి మానుకోకపోతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని సీఐ శ్రీనివాస్ బాలాజీ హెచ్చరించారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో 49 గ్రామాలను సారా నిరోధక గ్రామాలుగా తీర్చిదిద్దామన్నారు. మరో 15 గ్రామాల్లో సారా నిషేధమే లక్ష్యంగా అదనపు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. కోరుకొండ, గోకవరం, సీతానగరం మండలాల పరిధిలో 64 సారా ప్రభావిత గ్రామాలు ఉన్నాయని, వాటిలో 10 ఏ కేటగిరిలోను, 10 బి కేటగిరిలోను, 44 సి కేటగిరిలోను ఉన్నాయన్నారు. సారా నిషేధంపై గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ ఇస్తున్నామన్నారు.అయినప్పటికీ సారా వ్యాపారం సాగించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. 15 గ్రామాల్లో సారా అమ్మకాలు జరుగుతున్నాయని వాటిని ఈ నెలాఖరుకు సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు.ఇందుకోసం ఉన్నతాధికారుల ఆదేశాలతో కడప, ఎన్టీఆర్, కృష్ణా, అనకాపల్లి జిల్లాల నుంచి ఒక ఎస్ఐ, ఐదుగురు సిబ్బంది చొప్పున నలుగురు ఎస్ఐలు,20మంది సిబ్బందిని కోరుకొండ ఎక్సైజ్ సర్కిల్‌కు అదనంగా కేటాయించారన్నారు.వీరంతా గ్రామాల్లో సారా నిషేధంపై గ్రామాల్లో పర్యటించి వారికి అవగాహన కల్పిస్తున్నారన్నారు. ప్రస్తుతం కోరుకొండ మండలంలో కణుపూరు, కోటికేశవరం, శ్రీరంగపట్నం, గుమ్ములూరు, బుచ్చింపేట సారా తయారీ గ్రామాలుగా ఉన్నాయన్నారు. సీతానగరం మండలంలో అక్కియ్యపాలెం, సీతానగరం, రఘుదేవపురం, బొబ్బిలంక, ముగ్గళ్ల గ్రామాలు, గోకవరం మండలంలో గోకవరం, కామరాజుపేట, కొత్తపల్లి, రంపయర్రంపాలెం, తిరుమలాయపాలెంలో సారా అమ్మకాలు జరుగుతున్నట్టు గుర్తించామన్నారు

రాజకీయ విలువలు లేని వ్యక్తి జగన్



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాజకీయ విలువలు లేని వ్యక్తి జగన్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జగన్ ఎన్‌డీఏ కూటమికి వ్యతిరేకంగా ఉండాలని, ఎందుకంటే ఎన్‌డీఏ కూటమి అతనికి సంబంధించిన మిత్రులందరిపైన కేసులు పెట్టి జైలులో వేస్తోందని అన్నారు. అయినా సిగ్గులేకుండా ఎన్‌డీఏ నిలబెట్టిన ఉపరాష్ట్రపతి అభ్యర్థికి ఓటు వేస్తానంటున్నారని ధ్వజమెత్తారు. ఈవేళ రాష్ట్రంలో రెడ్లు అంతా జగన్‌కు సపోర్టు చేయడానికి కారణం అతను రెడ్డి కావడమేనని కాని తన కులానికి చెందిన సుదర్శన్‌రెడ్డి ఉపరాష్ట్రపతిగా పోటీ చేస్తుంటే సపోర్టు చేయకుండా ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వడం లేదని రాష్ట్రంలో ఉన్న రెడ్డిలంతా జగన్ నైజాన్ని తెలుసుకోవాలని కోరారు.

'వాటర్ ప్లాంట్‌ను ఎవరూ కూల్చలేదు'

కోరుకొండ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూరుగుపూడి సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ప్లాంట్‌ను ఎవరూ కూల్చలేదని ప్రస్తుతం అది అక్కడే చక్కగా ఉందని వైసీపీ నాయకుడు కంటే విజయ్‌తేజ పేర్కొన్నారు. శుక్రవారం బూరుగుపూడిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బూరుగుపూడి సొసైటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజా వేదిక కూల్చివేశారని,అలాగే బూరుగుపూడి సొసైటీలో మంచినీటి ప్లాంట్‌ను కూల్చివేశారని పేర్కొనడాన్ని ఆయన ఖండించారు. మంచినీటి ప్లాంట్ నిర్వహణ గుదిబండగా మారకూడదని సొసైటీకి, దాని నిర్వహణ భారం కాకూడదని సరఫరా నిలుపుదల చేశారే కానీ దాన్ని గత పాలకులు కూల్చలేదన్నారు. సొసైటీని కంప్యూటీకరణ చేసిన ఘనత వైఎస్ జగన్‌దేనన్నారు. ఐదేళ్ల పాటు సొసైటీలు, ఆర్‌బీకేల ద్వారా రైతులకు పుష్కలంగా ఎరువులు అందించారన్నారు.

యూరియా బ్లాక్ మార్కెటింగ్‌పై ప్రత్యేక దాడులు

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రీజనల్ అధికారి స్నేహిత

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రైతులకు అవసరమైన యూరియా ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నట్టు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రీజనల్ అధికారి ఎం.స్నేహిత తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయోత్పత్తి పెంపుదలలో యూరియా ప్రధాన పాత్ర పోషిస్తుందని, దానిని దారి మళ్లించడం, అక్రమంగా నిల్వచేయడం లేదా బ్లాక్ మార్కెటింగ్ చేయడం చట్టవిరుద్ధమని, అలా చేయడం వల్ల రైతులకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోదాములు, హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ షాపులపై విజిలెన్స్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయన్నారు. ప్రభుత్వ నియమాల ప్రకారం నిల్వలు, పంపిణీ జరుగుతున్నాయో, లేదో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయని, అక్రమ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూరియా అక్రమ నిల్వలు లేదా దారి మళ్లింపుపై సమాచారం ఉన్న వారు సమీప విజిలెన్స్ కార్యాలయానికి తెలియజేయాలని స్నేహిత చెప్పారు. రైతుల ప్రయోజనాలను కాపాడడానికి, ఎరువుల సమాయానుకూల లభ్యతకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు.

విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని పెంపొందించాలి


విద్యార్థుల క్రీడా వందనం స్వీకరిస్తున్న జాన్సన్

రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జాన్సన్

అనపర్తి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిచడం వ్యాయామ ఉపాధ్యాయుల బాధ్యత అని రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ బి.జాన్సన్ అన్నారు. శుక్రవారం ఆయన అనపర్తిలోని జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడా మైదానాన్ని పరిశీలించి విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్న క్రీడల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా విద్యార్థులు ఆయనకు క్రీడా వందనం చేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ బాధ్యత కలిగిన ఉపాధ్యాయులున్న పాఠశాలల్లో క్రీడాకారులు అభివృద్ధి చెందుతారని అనపర్తి, బిక్కవోలు మండలాలలో అనేక మంది వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు శిక్షణ అందించడమే కాకుండా మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ ఛైర్మన్ మల్లిడి పార్వతి ఆధ్వర్యంలో జన్సన్‌కు ఎమ్ఈవో నల్లమిల్లి సత్తిరెడ్డి, ప్రదానోపాధ్యాయుడు పులగం వెంకటరెడ్డి తదితరులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు మండలాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేయాలి


బలభద్రపురంలో కళాజాత నిర్వహిస్తున్న కళాకారులు

బిక్కవోలు, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కళాకారులు సూచించారు. బలభద్రపురం పంచాయతీ వద్ద శుక్రవారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుంగా రామారావు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రాజుకు సిల్వర్ మెడల్

సీతానగరం, ఆగష్టు 22(ఆంధ్రజ్యోతి): జార్ఖండ్ రాష్ట్రంలోని ఈటా నగర్‌లో ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగిన నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రాజమహేంద్రవరంలోని భారతీయ వ్యాయామ కళాశాల నుంచి సీతానగరం మండలం ఇనుగంటివారిపేట గ్రామానికి చెందిన యల్లమెల్లి రాజు 59కిలో విభాగంలో పాల్గొని స్క్వాడ్ 185 కిలోలు బెంచ్ ప్రెస్, 95 కిలోలు డెడ్ లిఫ్ట్ 215 కిలోలు మొత్తం 490 కిలోలు ఎత్తి సిల్వర్ మెడల్ సాధించారని భారతీయ వ్యాయామ కళాశాల కోచ్ డి.లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా రాజును ఇనుగంటివారిపేటకు చెందిన పలువురు అభినందించారు.

పునరావాస కేంద్రం తనిఖీ

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు22(ఆంధ్రజ్యోతి): గోదావరి వరదల నేపథ్యంలో రాజమహేంద్రవరం పరిధిలోని లంకల్లో మత్స్యకారులను నగరంలోని పునరావాకేంద్రాలకు తరలించడంతో అక్కడ పరిస్థితిని తెలుసుకోవడానికి ఆర్డీవో కృష్ణనాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. పునరావాస కేంద్రాల్లో సదుపాయాలపై ఆరా తీశారు. మత్స్యకారులతో మాట్లాడారు. అల్పాహారం, భోజనం సదుపాయాలు సక్రమంగా అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. గోదావరి వరదలు తగ్గుముఖం పట్టి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పునరావాస కేంద్రంలోనే ఉండాలని, ఎవ్వరు గోదావరి లంకల్లోకి వెళ్లవద్దని సూచించారు.



మునిసిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన గోరంట్ల

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం పర్యటనకు వచ్చిన మునిసిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్‌ను ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మర్యాదపూర్వకంగా కలిసారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన్ను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతితో కలిసి ఆయనతో పట్టణ అభివృద్ధి ప్రణాళికపై చర్చించారు.


స్వమిత్వ సర్వే పరిశీలన

రంగంపేట, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మండలంలో జరుగుతున్న స్వమిత్వ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో వీవీ సాయిబాబు సూచించారు. శుక్రవారం రంగంపేటలో కార్యదర్శి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు సొంత భూమి, ఇళ్లపై హక్కుల పత్రాలు స్పష్టంగా లభిస్తాయన్నారు. సచివాలయ సిబ్బంది, సర్వేయర్లు కలిసి ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరిస్తున్నారని ఎంపీడీవో చెప్పారు.



నేడు సీఎం చంద్రబాబు రాక

పెద్దాపురం, సామర్లకోటలో పర్యటన





హెలీకాప్టర్ ట్రయల్ రన్

సామర్లకోట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తొలిసారిగా కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు శనివారం రోజంతా పర్యటించనుండడంతో అటు ప్రజాప్రతినిధులే కాదు, జిల్లాఅధికార యంత్రాంగం సైతం ఉరుకులు పరుగులు పెడుతున్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉండవిల్లిలోని సీఎం చంద్రబాబు స్వగృహం నుంచి శనివారం ఉదయం 10.10 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరతారు. 11.00 గంటలకు పెద్దాపురం రోడ్లో ఏర్పాటుచేసిన హెలీపాడ్‌లో దిగుతారు. 4.40 గంటలకు పర్యటన ముగించుకుని హెలీకాప్టర్‌లో అమరావతికి బయలుదేరతారు. ఈమేరకు 1,045 మందితో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. వీరిలో అడిషనల్ ఎస్పీలు ఐదుగురు, డీఎస్పీలు 14 మంది, సీఐలు 51 మంది, ఎస్ఐలు 91 మంది, ఏఎస్ఐలు, హెచ్‌సీలు 183 మంది, పోలీసులు 467 మంది, మహిళా పోలీసులు 69 మంది, హోంగార్డులు 165 మందితో బందోబస్తు నిర్వహించనున్నట్టు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. సామర్లకోట పూర్ణా కల్యాణ మండపంలో శుక్రవారం మధ్యాహ్నం బందోబస్తు సిబ్బందికి తగు ఆదేశాలిచ్చారు. ఆయా వేదికల వద్ద నిఘా విస్తృతం చేశారు. మునుపెన్నడూ లేనివిధంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పాస్‌లు ఉన్న వారినే లోనికి అనుమతించనున్నారు. ఆయా సంస్థలకు చెందిన పాత్రికేయులు ఒక్కొక్కరిని మాత్రమే అనుమతించేలా చర్యలు తీసుకున్నారు. ఇక విస్తృత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా పోలీసు అధికారులు పలు వాహనాలను దారి మళ్లిస్తూ ట్రాఫిక్ చర్యలు చేపట్టారు. సామర్లకోట నుంచి పెద్దాపురం వెళ్లే అన్ని భారీ వాహనాలను సామర్లకోట ఏడీబీ రోడ్డు మీదుగా పెద్దాపురంనకు శుక్రవారం సాయంత్రం నుంచే మళ్లిస్తున్నారు. పిఠాపురం, కిర్లంపూడిల మీదుగా సామర్లకోట మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నారు. ఆర్టీసీ బస్సులను ఏడీబీ రోడ్డు మీదుగా మళ్లిస్తున్నారు. సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ సామర్లకోట, పెద్దాపురంలలో పర్యటిస్తూ కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందుమాధవ్‌లకు సూచనలిచ్చారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సమావేశాలను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

సీఎం చంద్రబాబు పర్యటన దృష్ట్యా ముందస్తుగా భద్రతా చర్యల్లో భాగంగా అమరావతి నుంచి సామర్లకోటకు హెలీకాప్టర్ ట్రయల్ రన్ శుక్రవారం నిర్వహించారు. సామర్లకోట-పెద్దాపురం రోడ్‌లో హెలీపాడ్ ఏర్పాటుచేశారు. సామర్లకోటలో హెలీకాప్టర్ ల్యాండ్ అయిన తర్వాత మళ్లీ అమరావతికి తరలివెళ్లింది.



గోదావరికి వరద పోటు

13 లక్షల క్యూసెక్కులు దిగువకు

8

నేడు స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర

రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. శనివారం జరగనున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, స్వమిత్వ, రీసర్వేలపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, అన్ని విభాగాధిపతులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ శనివారం ఆగస్టు నెల థీమ్ పరిశుభ్రత, పరిశు భ్రతతో పాటు వ్యాధుల నియం త్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలను తొలగించడం, దోమల నివారణ, నీటి ద్వారా సంక్రమించే వ్యాధులపై అవగాహన కల్పించడం వంటి కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. కార్యాలయాలను శుభ్రపరచుకోవాలని సూచించారు. సంబంధిత యాప్‌లో శనివారం ఫొటోలు, నివేదికలను వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. స్వామిత్ర, రీసర్వే పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్వమిత్వయోజన రీసర్వే పగడ్బందీగా జరగాలంటే మండల స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని అందులో తహశీల్దార్, మండల సర్వేయర్, నైపుణ్యంతో కూడిన సచివాలయ కార్యదర్శి ఉండాలన్నారు,డిప్యూటీ ఎంపీడీవో నోడల్ అధికారిగా కీలక పాత్ర పోషించాలన్నారు. ఇప్పటి వరకు 190 గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద 15 గ్రామాల్లో పనులు పూర్తయ్యా యని.. 16 గ్రామాల్లో రీ సర్వే కొనసాగు తుందన్నారు.గ్రామాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసి నిర్ధేశించిన అంచనాల ప్రకారం రీసర్వే పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.



గోదారి బతుకులు!

గోదారమ్మ ఒడిలో ఆటుపోటుల జీవనం. ఏళ్ల తరబడి లంకావాసం.. గోదారమ్మ ఉగ్రమైన రోజుల్లో నగరంలో ఏడాదికోమారు పునరావాసం.మనుషులు పునరావాస కేంద్రంలో.. ఇంట్లో సామగ్రి పడవలో..వరద తగ్గిన తర్వాత తిరిగి ఇళ్లకు వెళ్లే సరికి మిగిలేది బురద.. రగిలేది ఆవేదన. గత 30 ఏళ్లుగా ఆరు లంక గ్రామాల్లో వెయ్యి కుటుంబాలు జీవనం సాగిస్తున్నా.. వరద వేళ ఇదీ లంకల్లోని మత్స్యకార జీవితాల కథా చిత్రమ్.

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

గోదారమ్మ చల్లని ఒడి.. అదే వారి బతుకు బడి.. ఇది ఏడాదిలో 10 నెలలు మాత్రమే.. వర్షాకాలం సీజన్ ఆరంభమైందా.. బతుకు కుదురు ఉండదు..గోదావరి వరద పెరుగుతూ ఉంటే..గూడు వదలాల్సిందే.. పునరావాస కేంద్రం వైపు దౌడ్ తీయాల్సిందే. తూర్పుగోదావరి జిల్లాలోని లంకల్లో జీవనం సాగించే మత్స్యకారులు వర్షాకాలం, వరదల సమయంలో నరకం అనుభవిస్తారు. వరద నీరు ఉప్పొంగుతూ ఇంటి వైపు వస్తూ ఉంటే ఒకటే ఆందోళన. ప్రధానంగా రాజమహేంద్రవరం గోదావరి పరిసర ప్రాంతంలోని లంకల్లో ఏళ్ల తరబడి బతుకు నావను లాగుతున్న వందల కుటుంబాల్లో ఏడాదికోమారు అలజడి తప్పదు.

లంకల్లో వెయ్యి మంది..

గోదావరి మధ్యలో సహజసిద్ధంగా ఏర్పడిన ఎదుర్లమ్మలంక, కేతావారిలంక, బ్రిడ్జిలంక, గౌతమిఘాట్ లంక తదితర మరో రెండు లంకల్లో వెయ్యి మంది వరకూ మత్స్యకారులు 30 ఏళ్లకు పైబడి నివాసం ఉంటున్నారు.గోదావరిలో చేపల వేట వీరి జీవనాధారం. కుటుంబం అంతా కష్టపడి ఏడాదిలో 10 నెలలు ఎంతో హాయిగా గడిపేస్తారు.ఏడాదిలో వరదలు సమీపించే రెండు నెలలు నరకం చూస్తారు. ఎందుకంటే 10 నెలలు నివాసం ఉన్న ఆవాసాలను వదిలి నగరం వైపు వస్తారు. పునరావాస కేంద్రాల్లో తల దాచుకుంటారు.ఇళ్లలోని కొద్దిపాటి సామగ్రి పడవల్లో ఉంచి టార్పాలిన్లు కడతారు. గోదావరి శాంతించిన తర్వాత ఇళ్లకు వెళితే మరో నరకం కనిపిస్తుంది. ఇంటా, బయటా బురద అడుగుల మేర మేట వేసి ఉంటుంది. వరదలో కొట్టుకుపోగా మిగిలిన సామాన్లను ఒబ్బిడి చేసుకుంటారు.కొందరివి ఇళ్లు గోదాట్లో కలిసిపో తుంటాయి. మళ్లీ అప్పోసప్పో చేసి గూడు కట్టుకుంటారు.

పునరావాసానికి 500 మంది

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం పునరావాసం కల్పించి తోడుగా నిలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో లంకలు పూర్తిగా మునిగిపోయే స్థితికి చేరే వరకూ పట్టించుకునే వారే కానరాలేదు. కూటమి ప్రభుత్వంలో వరద లంక గట్లను తాకగానే పడవల్లో జాగ్రత్తగా మత్స్యకారులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.ఇలా ఈ ఏడాది 500 మంది వరకూ మత్స్యకారులను అల్కట్‌తోట మునిసిపల్ కల్యాణ మండపం, చందా సత్రానికి సుర క్షితంగా చేర్చారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయం కల్పిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో వీటికి రోజుకు రూ.320 ఉండగా కూటమి ప్రభుత్వం రూ.350 చేసింది. నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించింది. పిల్లలకు పాలు, స్నాక్స్ ఇస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం రూ.2వేల చొప్పున పరిహారం ఇస్తే..

ఇళ్లిస్తే వచ్చేస్తాం



లంకల్లో నివాస ఏర్పాట్లు చేసుకున్నా.. వరదలు వచ్చినప్పుడు నరకం చూస్తున్నాం. గోదావరి తగ్గిన తర్వాత ఇంటికెళ్తే బురద.. శుభ్రం చేసుకోడానికి నెల పడుతుంది. మాకు ఇళ్లిస్తే ఊళ్లోకి వచ్చేస్తాం.

- సూర్యకాంతం, కేతావారిలంక

వైసీపీ ఉత్తి పట్టాలు



వైసీపీ వాళ్లు ఇళ్ల పట్టాలిచ్చారు. అవన్నీ ఉత్తివేనని తేలిపోయింది. స్థలం చూపించమంటే చూపించడం లేదు. చంద్రబాబు అయినా మమ్మల్ని పట్టించుకొని ఇళ్లను ఇప్పించాలి.

- వెంకటరమణ, ఎదుర్లమ్మలంక

ప్రతి ఏడాది ఆటు పోట్లు

- వరదొస్తే ఊరు పొమ్మంటుంది
- పునరావాస కేంద్రం రమ్మంటుంది
- ఏళ్లుగా తీరని మత్స్యకారుల వేదన
- సొంతిళ్లివ్వాలని డిమాండ్

కూటమి ప్రభుత్వం మరో వెయ్యి రూపాయలు రెట్టింపు చేసి రూ.3 వేలు చేతిలో పెడుతోంది. ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఒక కిలో చొప్పున కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు, ఒక లీటరు వంట నూనెను గతేడాది అందజేశారు. ఇప్పుడూ అదే మాదిరిగా ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలు పునరావాస కేంద్రంలో తలదాచుకోగా.. మగవారు పడవలకు కాపలాగా ఉంటున్నారు. ఎందుకంటే ఒక్కో ఇంజను బోటు సుమారు రూ.3 లక్షలు ఖరీదు చేస్తుంది. వరద ఉధృతికి ఎక్కడ కొట్టుకుపోతుందోననే భయంతో గోదావరి వద్దే కాపలాగా ఉంటున్నారు. ఒక్కో పూట తిండి లేకపోయినా పడవలే జీవనాధారం కావడంతో వాటి వద్దే కనిపెట్టుకొని ఉంటున్నారు. పునరావాస శిబిరాలను కలెక్టర్ పి.ప్రశాంతి ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. శుక్రవారం అల్కట్‌తోట సమీపంలోని కల్యాణ మండపాన్ని సందర్శించారు. మత్స్యకారుల కోరిక మేరకు అక్కడే వారికి నచ్చిన శాకాహారం వండి వడ్డించాలని ఆదేశించారు.

గూడు కల్పిస్తే..

లంకల్లో మత్స్యకారులకు వేట ఒకటే జీవనా ధారం. రోజూ వేట సాగించి వాటిని అమ్ముకొని జీవనం సాగిస్తారు. వరదల వేళ పడవలు ఒడ్డుకు చేరక తప్పదు. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటారు.ప్రతి ఏడాదీ ఈ నరకం తప్ప డం లేదని.. నగర పరిధిలో గోదావరి సమీ పంలో తమకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని మత్స్యకారులు కోరుతున్నారు.ఈ లంకల్లో నివసి స్తున్న వారిలో కొందరు యానాం నుంచి ఉపాధి కోసం వచ్చి స్థిరపడిన వాళ్లు ఉన్నారు. వారికి రేషన్ కార్డు, ఆధార్ వగైరాలు యానాంలో ఉం టాయి. దీంతో మత్స్యకారులకు సొంత గూడు కల్పించడం అనేది జరగడంలేదు. ఇకనైనా సర్వే చేపట్టి లంకల్లోని మత్స్యకారులను నగరం లోకి తీసుకురావాల్సిన అవసరత కనిపిస్తోంది.

ఇవీ కావాలి..



పునరావాస కేంద్రాల్లో ఉదయం రెండు రకాలతో టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి స్వీటు, కూర, పప్పు, వేపుడు, సాం బారు, పెరుగు, పచ్చడితో భోజనం వడ్డిస్తున్నారు. అయితే మత్స్యకారులు మాంసాహారం ఎక్కువగా తీసుకుంటారు. వారంలో కనీసం రెండు మూడు మార్లయినా భోజనంలో ఏదైనా మాంసాహారం ఉండాలని కోరుతున్నారు.పునరావాస కేంద్రాల్లో టీవీలు ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తున్నారు. గతేడాది గర్భిణులు, వృద్ధులకు మంచాలు ఏర్పాటు చేశారు. సామగ్రి పెట్టుకోడానికి అల్మారాలు పెట్టారు. కానీ ఈ ఏడాది వాటిని మరిచారు.



వినాయక మండప దరఖాస్తులకు నేడే తుది గడువు

- విగ్రహం 5 అడుగులు మించరాదు
- ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే పందిళ్లు, మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని.. ఎలాంటి చలానాలు చెల్లించాల్సిన అవసరం లేదని ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసుల అనుమతుల్లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయకూడదన్నారు. తాత్కాలిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టంలను ఉపయోగిస్తే చర్యలు తప్పవన్నారు. శనివారం రాత్రి 8 గంటల లోపుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలన్నారు. వినాయక చవితి నుంచి 11 రోజుల లోపుగానే నిమజ్జనాలకు అనుమతి ఉంటుందన్నారు. మైక్ పర్మిషన్‌కి వారి పరిధిలోని డీఎస్పీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలంటే స్థానిక సంస్థల అనుమతి తీసుకోవాలన్నారు. స్థలం యజమాని నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. విగ్రహాల ఎత్తు 5 అడుగులు మించరాదని తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి కార్యక్రమాలకూ అనుమతి ఉండదన్నారు. వలంటీర్లు, రాత్రి ఇన్‌చార్జుల జాబితాను ముందుగానే పోలీసులకు అందజేయాలని సూచించారు.అనుమతి లేకుండా ఫ్లెక్సీలు పెట్టకూడదన్నారు. సింగిల్ విండో విధానంలో https://ganeshutsav.net వెబ్‌సైటు ద్వారా సులభంగా అనుమతులు పొందవచ్చన్నారు. శాంతి భద్రతలకు విఘాతం, ట్రాఫిక్‌కి ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలన్నారు.

భార్యపై అనుచితంగా మాట్లాడాడని.. యువకుడి హత్య

- హత్యకేసులో వీడిన మిస్టరీ
- మద్యం తాగుతూ ఒకరిపై ఐదుగురి దాడి
- వీఆర్‌వో ఎదుట లొంగిపోయిన నిందితులు

రాజమహేంద్రవరం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి) : భార్యపై అనుచితంగా మాట్లాడాడని స్నేహితుడిని మరో ఐదుగురు స్నేహితులు కలిసి హత్య చేశారు. కోటిపల్లి బస్టాండు సమీపంలోని రోటరీ కైలాస భూమికి దగ్గరలో ఈ నెల 15న కుళ్లిన స్థితిలో లభ్యమైన యువకుడి మృతదేహం కేసులో ఐదుగురు యువకులను అరెస్టు చేశామని టూటౌన్ సీఐ శివ గణేశ్ శుక్రవారం తెలిపారు.వేపాడి సతీశ్ కుమార్ మూడేళ్లగా రైళ్లలో సమోసాలు విక్రయిస్తుంటాడు.ఈ నెల 8న అర్ధరాత్రి సమ యంలో ఇంట్లో టీవీ సౌండ్ ఎక్కువగా పెట్టాడని తండ్రి మందలించడంతో అలిగి బయటకు వెళ్లిపోయాడు.అనంతరం తిరిగి రాలేదు. ఇదిలా ఉండగా సతీశ్ సోదరుడు వేపాడి నాగ సుబ్రహ్మణ్యానికి 15వ తేదీన సతీశ్ స్నేహితులు శివ కుమార్ (పెప్సీ), కృష్ణ కనిపించారు. సతీశ్ కనిపించడం లేదని చెప్ప డంతో తాము అప్పుడప్పుడూ మద్యం తాగడానికి కైలాస భూమి లోపలికి వెళుతుంటామని వాళ్లిద్దరూ చెప్పారు. అక్కడికి వెళ్లి వెతుకుతుండగా కుళ్లిన స్థితిలో మృతదేహం కనిపించింది. నిక్కరు తదితర వస్తువుల ఆధారంగా తన తమ్ముడని గుర్తుపట్టి తమకు ఫిర్యాదు చేసినట్టు సీఐ తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ శ్యాం సుందర్‌కి ఆల్కాట్ గార్డెన్స్‌కి చెందిన భాగ్ రాధాకాంత్, భాగ్ గౌతం, దొంగ సౌధి రాజు, బాలాజీ పేటకు చెందిన మోటూరి రవి, భీమవరం గాంధీపురానికి చెందిన నమ్మి సూర్య తేజను 47వ వార్డు వీఆర్వో అప్పగించారు. వాళ్లను విచారించగా జరిగిన విషయం చెప్పారు. 9వ తేదీ తెల్లవారుజామున సతీశ్‌తో ఈ ఐదుగురూ కలిసి మద్యం తాగడానికి కైలాస భూమి లోపలికి వెళ్లారు.అంతకు ముందు రోజున రాధాకాంత్ భార్యపై సతీశ్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. దీంతో తెల్లవారుజామున మందు తా గుతున్న సమయంలో సతీశ్‌ని క్షమాపణ చెప్పాలని ఒత్తిడి చేయగా అతడు నిరాకరించడంతో మిగతా వాళ్లు కొట్టారు.దీంతో సతీష్ అక్కడికక్కడే మృతిచెందాడు.మృతదేహాన్ని ఈడ్చుకెళ్లి గోడ అవతల తుప్పల్లో పడేశారు.తర్వాత వాళ్లు భీమవరం.. అక్క డి నుంచి హైదరాబాద్ పారిపోయారు. పోలీసులు గాలిస్తు న్నా రని తెలుసుకుని వీఆర్వో సహాయంతో స్టేషనుకు వచ్చి లొంగిపోయారన్నారు.

పుష్కరాల్లో రద్దీ నియంత్రణకు ఏఐ

రాజమహేంద్రవరం పర్యటనలో పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్





మహిళామార్ట్, గోదావరి రివర్ ఫ్రంట్ పనులు పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్, కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన 10 ప్రధాన పనితీరు సూచికల (కేపీఐ)అమలులో స్పష్టమైన ఫలితాలు ప్రతిబింబించాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ ఆదేశించారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్ ప్రశాంతితో కలిసి శుక్రవారం అధికారులతో కేపీఐ,గోదావరి పుష్కరాల ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షించారు. పుష్కరాల్లో రద్దీ నియంత్రణకు ప్రతి ఘాట్ వద్ద ఏఐ టెక్నాలజీతో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీని ద్వారా ఏఐ సహాయంతో భక్తుల రద్దీని ముందుగానే పసిగట్టి ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కుంభమేళాలో ఈ విధానం విజయవంతమైందని అందుకే గోదావరి పుష్కరాల్లోను అమలు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నగరంలో ఉన్న 1.12 లక్షల గృహాలకు అసెస్‌మెంట్ నెంబర్లు తప్పనిసరిగాఉండాలన్నారు. నీటి కనెక్షన్లు 100 శాతం ఆన్‌లైన్‌లో కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ 99.42 శాతం సాధించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్‌ఈడీ బల్బులు వినియోగం పెంచాలని , పన్నుల కలెక్షన్ , ఆటో మ్యుటేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. అనంతరం రాజమహేంద్రవరంలో సుమారు మూడుగంటలు నగరంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తొలుత నారాయణపురంలోని గోదావరి పుష్కరాల ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్నూకర్ బిలియర్స్, టేబుల్ టెన్నిస్, చెస్, కేరమ్స్, టాయ్ గన్ షూటింగ్, జిమ్ పరికరాలను పరిశీలించారు. వీటినంత త్వరగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం కాంచనగర్‌లోని స్పోర్ట్స్ పార్కు, ఆల్‌బ్యాంక్ కాలనీలో యోగా పార్కులను సందర్శించారు. జేఎన్‌రోడ్డులోని స్ట్రామ్ వాటర్ డ్రెయినేజీ పనులను పరిశీలించారు. నగరంలో ఇప్పటి వరకు 23 కిమీల మేర స్టోమ్ వాటర్ డ్రెయిన్ లైన్లు ఉండగా వాటికి అదనంగా మరో 10 కిమీ మేర నిర్మించాల్సిన అవసరం ఉందని పిన్సిపల్ సెక్రటరీ దృష్టికి కలెక్టర్ తీసుకెళ్లారు.సమగ్రమైన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) రూపొందించి సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. అనంతరం హుకుంపేటలో నూతనంగా నిర్మిస్తున్న 50.6 ఎంఎల్‌డీ సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. డిసెంబరులోపు సీవేజ్ ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. నగరంలో బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగరంలో ముఖ్యమైన కూడళ్లు, ప్రదేశాల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించడానికి ప్రత్యేకమైన డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరు వ్యర్థాలను కాలువలలో వేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గోదావరి బండ్‌రోడ్డులో నిర్మాణంలో ఉన్న రివర్ ఫ్రంట్ పరిశీలించారు. ఇందులో గ్రీనరీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. స్లాటర్ హౌస్, గోకవరం బస్టాండ్ వద్ద మహిళా మార్ట్‌లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకి ప్రత్యేక బ్రాండింగ్ కలగచేసే క్రమంలో అవని అనే పోర్టల్ ద్వారా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంట జేసీ ఎస్ చిన్నరాముడు, అడిషనల్ కమిషనర్ పివి రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జిశైలజవల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎస్ఈలు ఎంసిహెచ్ కోటేశ్వరరావు, జిజపాండురంగారావు, ఈఈలు మాధవి, రీటా, మదర్సాఆలీ తదితరులు పాల్గొన్నారు.



దొమ్మేరు సొసైటీ వద్ద యూరియాకు రైతుల క్యూ

యూరియా..దయలేదయ్యా!


కొవ్వూరు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గత కొంతకాలంగా యూరియా అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంప్లెక్స్ ఎరువులపై ప్రభుత్వం సబ్సిడీని తీసివేయడం, ఎరువుల ధరలు పెరగడంతో రైతులు యూరియా అధికంగా వాడుతున్నారు. ప్రభుత్వం నానో యూరియా వాడాలని అవగాహన కల్పిస్తున్నప్పటికీ నానో యూరియా స్ప్రే చేయడానికి రైతులు అదనంగా డ్రోన్లను వినియోగించాలి. దానికి అదనంగా ఖర్చు పెరగడంతో యూరియా బస్తాలవైపే ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువుల స్థానంలో యూరియా అధికంగా వాడడంతో కొరత ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు.మరో పక్క జిల్లాకు వచ్చిన యూరియాను లారీలలో లోడ్ చేయడానికి ద్వారపూడిలో కార్మికులు అనాసక్తి చూపడంతో కొవ్వూరు డివిజన్‌కు యూరియా సరఫరా చేయడంలో జాప్యం అవుతుంది. వ్యవసాయాధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టక పోవడంతోనే యూరియా కొరత ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదించి యూరియాను సరఫరాచేసి అన్నదాతలను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

యూరియాకు రైతుల ఆందోళన

తాళ్లపూడి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : మలకపల్లి సొసైటీ వద్ద శుక్రవారం యూరియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. సొసైటీ వద్దకు యూరియా లారీ వచ్చిందని సమాచారం అందిన వెంటనే తిరుగుడుమెట్ట, మల కపల్లి, పెద్దేవం గ్రామాల రైతులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. వెంటనే యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎకరానికి కనీసం మూడు బస్తాల యూరియా అవసరమని.. పంట చేలల్లో మొదటి దఫా మాత్రమే యూరియా వేశామని 10 రోజులైనా రెండో దఫా యూరియా చల్లలేదని రైతుల వాపోయారు. తమకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.


జిల్లాలో కొత్తగా 217 పోలింగ్ కేంద్రాలు : డీఆర్‌వో

రాజమహేంద్రవరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి):బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి రాజకీయ పార్టీలు నిర్ణీత ఫార్మాట్‌లో వివరాలను సమర్పించాలని డీఆర్‌వో టి.సీతారామమూర్తి కోరారు.ఈ మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొత్తగా 217 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిఫారసు చేశామన్నారు.అనపర్తిలో 20, రాజానగరం 22, రాజమహేంద్రవరం సిటీ 22, రూరల్ 42, కొవ్వూరు 36, నిడదవోలు 43, గోపాలపురంలో 32 కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు పంపామ న్నారు. ప్రస్తుత ఓటర్లు 16,22,667 మంది ఉన్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌లో 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూశామన్నారు.



నేడు సీఎం చంద్రబాబు రాక

పెద్దాపురం, సామర్లకోటలో పర్యటన





హెలీకాప్టర్ ట్రయల్ రన్

సామర్లకోట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తొలి సారిగా కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజక వర్గంలో సీఎం చంద్రబాబు శనివారం రోజంతా పర్యటించనుండడంతో అటు ప్రజాప్రతినిధులే కాదు, జిల్లాఅధికార యంత్రాంగం సైతం ఉరుకులు పరుగులు పెడుతున్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉండవిల్లిలోని సీఎం చంద్రబాబు స్వగృహం నుంచి శనివారం ఉదయం 10.10 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరతారు. 11.00 గంటలకు పెద్దాపురం రోడ్లో ఏర్పాటుచేసిన హెలీపాడ్‌లో దిగుతారు. 4.40 గంటలకు పర్యటన ముగించుకుని హెలీకాప్టర్‌లో అమరావతికి బయలుదేరతారు. ఈమేరకు 1,045 మందితో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. వీరిలో అడిషనల్ ఎస్పీలు ఐదుగురు, డీఎస్పీలు 14 మంది, సీఐలు 51 మంది, ఎస్ఐలు 91 మంది, ఏఎస్ఐలు, హెచ్‌సీలు 183 మంది, పోలీసులు 467 మంది, మహిళా పోలీసులు 69 మంది, హోం గార్డులు 165 మందితో బందోబస్తు నిర్వహించనున్నట్టు కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. సామర్లకోట పూర్ణా కల్యాణ మండపంలో శుక్రవారం మధ్యాహ్నం బందోబస్తు సిబ్బందికి తగు ఆదేశాలిచ్చారు. ఆయా వేదికల వద్ద నిఘా విస్తృతం చేశారు. మునుపెన్నడూ లేనివిధంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పాస్‌లు ఉన్న వారినే లోనికి అనుమతించనున్నారు. ఆయా సంస్థలకు చెందిన పాత్రికేయులు ఒక్కొక్కరిని మాత్రమే అనుమతించేలా చర్యలు తీసుకున్నారు. ఇక విస్తృత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా పోలీసు అధికారులు పలు వాహనాలను దారి మళ్లిస్తూ ట్రాఫిక్ చర్యలు చేపట్టారు. సామర్లకోట నుంచి పెద్దాపురం వెళ్లే అన్ని భారీ వాహనాలను సామరకోట ఏడీబీ రోడ్డు మీదుగా పెద్దాపురంనకు శుక్రవారం సాయంత్రం నుంచే మళ్లిస్తున్నారు. పిఠాపురం, కిర్లంపూడిల మీదుగా సామర్లకోట మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నారు. ఆర్టీసీ బస్సులను ఏడీబీ రోడ్డు మీదుగా మళ్లిస్తున్నారు. సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ సామర్లకోట, పెద్దాపురంలలో పర్యటిస్తూ కలెక్టర్ షాన్‌మోహన్, ఎస్పీ బిందు మాధవ్‌లకు సూచనలిచ్చారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సమావేశాలను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

సీఎం చంద్రబాబు పర్యటన దృష్ట్యా ముందస్తుగా భద్రతా చర్యల్లో భాగంగా అమరావతి నుంచి సామర్లకోటకు హెలీకాప్టర్ ట్రయల్ రన్ శుక్రవారం నిర్వహించారు. సామర్లకోట-పెద్దాపురం రోడ్‌లో హెలీపాడ్ ఏర్పాటుచేశారు. సామర్లకోటలో హెలీకాప్టర్ ల్యాండ్ అయిన తర్వాత మళ్లీ అమరావతికి తరలివెళ్లింది.



గోదావరికి వరద పోటు

13 లక్షల క్యూసెక్కులు దిగువకు

8

నేడు స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర

రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. శనివారం జరగనున్న స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర, స్వమిత్వ, రీసర్వేలపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, అన్ని విభాగాధిపతులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఈ శనివారం ఆగస్టు నెల థీమ్ పరిశుభ్రత, పరిశు భ్రతతో పాటు వ్యాధుల నియం త్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వలను తొలగించడం, దోమల నివారణ, నీటి ద్వారా సంక్రమించే వ్యాధులపై అవగాహన కల్పించడం వంటి కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. కార్యాలయాలను శుభ్రపరచుకోవాలని సూచించారు. సంబంధిత యాప్‌లో శనివారం ఫొటోలు, నివేదికలను వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. స్వామిత్ర, రీసర్వే పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్వమిత్వయోజన రీసర్వే పగడ్బందీగా జరగాలంటే మండల స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని అందులో తహశీల్దార్, మండల సర్వేయర్, సైపుణ్యంతో కూడిన సచివాలయ కార్యదర్శి ఉండాలన్నారు,డిప్యూటీ ఎంపీడీవో నోడల్ అధికారిగా కీలక పాత్ర పోషించాలన్నారు. ఇప్పటి వరకు 190 గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద 15 గ్రామాల్లో పనులు పూర్తయ్యా యని.. 16 గ్రామాల్లో రీ సర్వే కొనసాగు తుందన్నారు.గ్రామాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసి నిర్దేశించిన అంచనాల ప్రకారం రీసర్వే పనులు వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.



గోదారి బతుకులు!

గోదారమ్మ ఒడిలో ఆటుపోటుల జీవనం. ఏళ్ల తరబడి లంకావాసం.. గోదారమ్మ ఉగ్రమైన రోజుల్లో నగరంలో ఏడాదికోమారు పునరావాసం.మనుషులు పునరావాస కేంద్రంలో.. ఇంట్లో సామగ్రి పడవలో..వరద తగ్గిన తర్వాత తిరిగి ఇళ్లకు వెళ్లే సరికి మిగిలేది బురద.. రగిలేది ఆవేదన. గత 30 ఏళ్లుగా ఆరు లంక గ్రామాల్లో వెయ్యి కుటుంబాలు జీవనం సాగిస్తున్నా.. వరద వేళ ఇదీ లంకల్లోని మత్స్యకార జీవితాల కథా చిత్రమ్.

ప్రతి ఏడాది ఆటు పోట్లు

- వరదొస్తే ఊరు పొమ్మంటుంది
- పునరావాస కేంద్రం రమ్మంటుంది
- ఏళ్లుగా తీరని మత్స్యకారుల వేదన
- సొంతిళ్లివ్వాలని డిమాండ్

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

గోదారమ్మ చల్లని ఒడి.. అదే వారి బతుకుబడి.. ఇది ఏడాదిలో 10 నెలలు మాత్రమే.. వర్షాకాలం సీజన్ ఆరంభమైందా.. బతుకు కుదురు ఉండదు..గోదావరి వరద పెరుగుతూ ఉంటే..గూడు వదలాల్సిందే.. పునరావాస కేంద్రం వైపు దౌడ్ తీయాల్సిందే. తూర్పుగోదావరి జిల్లాలోని లంకల్లో జీవనం సాగించే మత్స్యకారులు వర్షాకాలం, వరదల సమయంలో నరకం అనుభవిస్తారు. వరద నీరు ఉప్పొంగుతూ ఇంటి వైపు వస్తూ ఉంటే ఒకటే ఆందోళన. ప్రధానంగా రాజమహేంద్రవరం గోదావరి పరిసర ప్రాంతంలోని లంకల్లో ఏళ్ల తరబడి బతుకు నావను లాగుతున్న వందల కుటుంబాల్లో ఏడాదికోమారు అలజడి తప్పదు.

లంకల్లో వెయ్యి మంది..

గోదావరి మధ్యలో సహజసిద్ధంగా ఏర్పడిన ఎదుర్లమ్మలంక, కేతావారిలంక, బ్రిడ్జిలంక, గౌతమిఘాట్ లంక తదితర మరో రెండు లంకల్లో వెయ్యి మంది వరకూ మత్స్యకారులు 30 ఏళ్లకు పైబడి నివాసం ఉంటున్నారు.గోదావరిలో చేపల వేట వీరి జీవనాధారం. కుటుంబం అంతా కష్టపడి ఏడాదిలో 10 నెలలు ఎంతో హాయిగా గడిపేస్తారు.ఏడాదిలో వరదలు సమీపించే రెండు నెలలు నరకం చూస్తారు. ఎందుకంటే 10 నెలలు నివాసం ఉన్న ఆవాసాలను వదిలి నగరం వైపు వస్తారు. పునరావాస కేంద్రాల్లో తల దాచుకుంటారు.ఇళ్లలోని కొద్దిపాటి సామగ్రి పడవల్లో ఉంచి టార్పాలిన్లు కడతారు. గోదావరి శాంతించిన తర్వాత ఇళ్లకు వెళితే మరో నరకం కనిపిస్తుంది. ఇంటా, బయటా బురద అడుగుల మేర మేట వేసి ఉంటుంది. వరదలో కొట్టుకుపోగా మిగిలిన సామాన్లను ఒబ్బిడి చేసుకుంటారు.కొందరివి ఇళ్లు గోదాట్లో కలిసిపో తుంటాయి. మళ్లీ అప్పోసప్పో చేసి గూడు కట్టుకుంటారు.

పునరావాసానికి 500 మంది

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం పునరావాసం కల్పించి తోడుగా నిలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో లంకలు పూర్తిగా మునిగిపోయే స్థితికి చేరే వరకూ పట్టించుకునే వారే కానరాలేదు. కూటమి ప్రభుత్వంలో వరద లంక గట్లను తాకగానే పడవల్లో జాగ్రత్తగా మత్స్యకారులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.ఇలా ఈ ఏడాది 500 మంది వరకూ మత్స్యకారులను అల్కట్‌తోట మునిసిపల్ కల్యాణ మండపం, చందా సత్రానికి సుర క్షితంగా చేర్చారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయం కల్పిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో వీటికి రోజుకు రూ.320 ఉండగా కూటమి ప్రభుత్వం రూ.350 చేసింది. నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించింది. పిల్లలకు పాలు, స్నాక్స్ ఇస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం రూ.2వేల చొప్పున పరిహారం ఇస్తే.. కూటమి ప్రభుత్వం మరో వెయ్యి రూపాయలు రెట్టింపు చేసి రూ.3 వేలు చేతిలో పెడుతోంది. ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఒక కిలో చొప్పున కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు, ఒక లీటరు వంట నూనెను గతేడాది అందజేశారు. ఇప్పుడూ అదే మాదిరిగా ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలు పునరావాస కేంద్రంలో తలదాచుకోగా.. మగవారు పడవలకు కాపలాగా ఉంటున్నారు. ఎందుకంటే ఒక్కో ఇంజను బోటు సుమారు రూ.3 లక్షలు ఖరీదు చేస్తుంది. వరద ఉధృతికి ఎక్కడ కొట్టుకుపోతుందోననే భయంతో గోదావరి వద్దే కాపలాగా ఉంటున్నారు. ఒక్కో పూట తిండి లేకపోయినా పడవలే జీవనాధారం కావడంతో వాటి వద్దే కనిపెట్టుకొని ఉంటున్నారు. పునరావాస శిబిరాలను కలెక్టర్ పి.ప్రశాంతి ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. శుక్రవారం అల్కట్‌తోట సమీపంలోని కల్యాణ మండపాన్ని సందర్శించారు. మత్స్యకారుల కోరిక మేరకు అక్కడే వారికి నచ్చిన శాకాహారం వండి వడ్డించాలని ఆదేశించారు.

ఇళ్లిస్తే వచ్చేస్తాం



లంకల్లో నివాస ఏర్పాట్లు చేసుకున్నా.. వరదలు వచ్చినప్పుడు నరకం చూస్తున్నాం. గోదావరి తగ్గిన తర్వాత ఇంటికెళ్తే బురద.. శుభ్రం చేసుకోడానికి నెల పడుతుంది. మాకు ఇళ్లిస్తే ఊళ్లోకి వచ్చేస్తాం.

- సూర్యకాంతం, కేతావారిలంక

వైసీపీ ఉత్తి పట్టాలు



వైసీపీ వాళ్ల ఇళ్ల పట్టాలిచ్చారు. అవన్నీ ఉత్తివేనని తేలిపోయింది. స్థలం చూపించమంటే చూపించడం లేదు. చంద్రబాబు అయినా మమ్మల్ని పట్టించుకొని ఇళ్లను ఇప్పించాలి.

- వెంకటరమణ, ఎదుర్లమ్మలంక

గూడు కల్పిస్తే..

లంకల్లో మత్స్యకారులకు వేట ఒకటే జీవనా ధారం. రోజూ వేట సాగించి వాటిని అమ్ముకొని జీవనం సాగిస్తారు. వరదల వేళ పడవలు ఒడ్డుకు చేరక తప్పదు. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటారు.ప్రతి ఏడాదీ ఈ నరకం తప్ప డం లేదని.. నగర పరిధిలో గోదావరి సమీ పంలో తమకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని మత్స్యకారులు కోరుతున్నారు.ఈ లంకల్లో నివసి స్తున్న వారిలో కొందరు యానాం నుంచి ఉపాధి కోసం వచ్చి స్థిరపడిన వాళ్లు ఉన్నారు. వారికి రేషన్ కార్డు, ఆధార్ వగైరాలు యానాంలో ఉం టాయి. దీంతో మత్స్యకారులకు సొంత గూడు కల్పించడం అనేది జరగడంలేదు. ఇకనైనా సర్వే చేపట్టి లంకల్లోని మత్స్యకారులను నగరం లోకి తీసుకురావాల్సిన అవసరత కనిపిస్తోంది.

ఇవీ కావాలి..



పునరావాస కేంద్రాల్లో ఉదయం రెండు రకాలతో టిఫిన్, మధ్యాహ్నం, రాత్రికి స్వీటు, కూర, పప్పు, వేపుడు, సాం బారు, పెరుగు, పచ్చడితో భోజనం వడ్డిస్తున్నారు. అయితే మత్స్యకారులు మాంసాహారం ఎక్కువగా తీసుకుంటారు. వారంలో కనీసం రెండు మూడు మార్లయినా భోజనంలో ఏదైనా మాంసాహారం ఉండాలని కోరుతున్నారు.పునరావాస కేంద్రాల్లో టీవీలు ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తున్నారు. గతేడాది గర్భిణులు, వృద్ధులకు మంచాలు ఏర్పాటు చేశారు. సామగ్రి పెట్టుకోడానికి అల్మారాలు పెట్టారు. కానీ ఈ ఏడాది వాటిని మరిచారు.



వినాయక మండప దరఖాస్తులకు

నేడే తుది గడువు

- విగ్రహం 5 అడుగులు మించరాదు
- ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే పందిళ్లు, మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని.. ఎలాంటి చలానాలు చెల్లించాల్సిన అవసరం లేదని ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీసుల అనుమతుల్లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయకూడదన్నారు. తాత్కాలిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టంలను ఉపయోగిస్తే చర్యలు తప్పవన్నారు. శనివారం రాత్రి 8 గంటల లోపుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించాలన్నారు. వినాయక చవితి నుంచి 11 రోజుల లోపుగానే నిమజ్జనాలకు అనుమతి ఉంటుందన్నారు. మైక్ పర్మిషన్‌కి వారి పరిధిలోని డీఎస్పీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలంటే స్థానిక సంస్థల అనుమతి తీసుకోవాలన్నారు. స్థలం యజమాని నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఉండాలన్నారు. విగ్రహాల ఎత్తు 5 అడుగులు మించరాదని తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత ఎలాంటి కార్యక్రమాలకూ అనుమతి ఉండదన్నారు. వలంటీర్లు, రాత్రి ఇన్‌చార్జుల జాబితాను ముందుగానే పోలీసులకు అందజేయాలని సూచించారు.అనుమతి లేకుండా ఫ్లెక్సీలు పెట్టకూడదన్నారు. సింగిల్ విండో విధానంలో https://ganeshutsav.net వెబ్‌సైటు ద్వారా సులభంగా అనుమతులు పొందవచ్చన్నారు. శాంతి భద్రతలకు విఘాతం, ట్రాఫిక్‌కి ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలన్నారు.

భార్యపై అనుచితంగా మాట్లాడాడని..

యువకుడి హత్య

- హత్యకేసులో వీడిన మిస్టరీ
- మద్యం తాగుతూ ఒకరిపై ఐదుగురి దాడి
- వీఆర్‌వో ఎదుట లొంగిపోయిన నిందితులు

రాజమహేంద్రవరం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి) : భార్యపై అనుచితంగా మాట్లాడాడని స్నేహితుడిని మరో ఐదుగురు స్నేహితులు కలిసి హత్య చేశారు. కోటిపల్లి బస్టాండు సమీపంలోని రోటరీ కైలాస భూమికి దగ్గరలో ఈ నెల 15న కుళ్లిన స్థితిలో లభ్యమైన యువకుడి మృతదేహం కేసులో ఐదుగురు యువకులను అరెస్టు చేశామని టూటౌన్ సీఐ శివ గణేశ్ శుక్రవారం తెలిపారు.వేపాడి సతీశ్ కుమార్ మూడేళ్లగా రైళ్లలో సమోసాలు విక్రయిస్తుంటాడు.ఈ నెల 8న అర్ధరాత్రి సమ యంలో ఇంట్లో టీవీ సౌండ్ ఎక్కువగా పెట్టాడని తండ్రి మందలించడంతో అలిగి బయటకు వెళ్లిపోయాడు.అనంతరం తిరిగి రాలేదు. ఇదిలా ఉండగా సతీశ్ సోదరుడు వేపాడి నాగ సుబ్రహ్మణ్యానికి 15వ తేదీన సతీశ్ స్నేహితులు శివ కుమార్ (పెప్పీ), కృష్ణ కనిపించారు. సతీశ్ కనిపించడం లేదని చెప్ప డంతో తాము అప్పుడప్పుడూ మద్యం తాగడానికి కైలాస భూమి లోపలికి వెళుతుంటామని వాళ్లిద్దరూ చెప్పారు. అక్కడికి వెళ్లి వెతుకుతుండగా కుళ్లిన స్థితిలో మృతదేహం కనిపించింది. నిక్కరు తదితర వస్తువుల ఆధారంగా తన తమ్ముడని గుర్తుపట్టి తమకు ఫిర్యాదు చేసినట్టు సీఐ తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ శ్యాం సుందర్‌కి అల్కట్ గార్డెన్స్‌కి చెందిన భాగ్ రాధాకాంత్, భాగ్ గౌతం, దొంగ సౌధి రాజు, బాలాజీ పేటకు చెందిన మోటూరి రవి, భీమవరం గాంధీపురానికి చెందిన నమ్మి సూర్య తేజను 47వ వార్డు వీఆర్వో అప్పగించారు. వాళ్లను విచారించగా జరిగిన విషయం చెప్పారు. 9వ తేదీ తెల్లవారుజామున సతీశ్‌తో ఈ ఐదుగురూ కలిసి మద్యం తాగడానికి కైలాస భూమి లోపలికి వెళ్లారు.అంతకు ముందు రోజున రాధాకాంత్ భార్యపై సతీశ్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. దీంతో తెల్లవారుజామున మందు తా గుతున్న సమయంలో సతీశ్‌ని క్షమాపణ చెప్పాలని ఒత్తిడి చేయగా అతడు నిరాకరించడంతో మిగతా వాళ్లు కొట్టారు.దీంతో సతీష్ అక్కడికక్కడే మృతిచెందాడు.మృతదేహాన్ని ఈడ్చుకెళ్లి గోడ అవతల తుప్పల్లో పడేశారు.తర్వాత వాళ్లు భీమవరం.. అక్క డి నుంచి హైదరాబాద్ పారిపోయారు. పోలీసులు గాలిస్తు న్నా రని తెలుసుకుని వీఆర్వో సహాయంతో స్టేషనుకు వచ్చి లొంగిపోయారన్నారు.

పుష్కరాల్లో రద్దీ నియంత్రణకు ఏఐ

రాజమహేంద్రవరం పర్యటనలో పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్





మహిళామార్ట్, గోదావరి రివర్ ఫ్రంట్ పనులు పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్, కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 10 ప్రధాన పనితీరు సూచికల (కెపీఐ)అమలులో స్పష్టమైన ఫలితాలు ప్రతిబింబించాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ ఆదేశించారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో కలెక్టర్ ప్రశాంతితో కలిసి శుక్రవారం అధికారులతో కేపీఐ,గోదావరి పుష్కరాల ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షించారు. పుష్కరాల్లో రద్దీ నియంత్రణకు ప్రతి ఘాట్ వద్ద ఏఐ టెక్నాలజీతో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీని ద్వారా ఏఐ సహాయంతో భక్తుల రద్దీని ముందుగానే పసిగట్టి ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కుంభమేళాలో ఈ విధానం విజయవంతమైందని అందుకే గోదావరి పుష్కరాల్లోను అమలు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నగరంలో ఉన్న 1.12 లక్షల గృహాలకు అసెస్‌మెంట్ నెంబర్లు తప్పనిసరిగాఉండాలన్నారు. నీటి కనెక్షన్లు 100 శాతం ఆన్‌లైన్‌లో కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ 99.42 శాతం సాధించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్ఈడీ బల్బులు వినియోగం పెంచాలని , పన్నుల కలెక్షన్ , ఆటో మ్యుటేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. అనంతరం రాజమహేంద్రవరంలో సుమారు మూడుగంటలు నగరంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తొలుత నారాయణపురంలోని గోదావరి పుష్కరాల ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్నూకర్ బిలియర్డ్స్, టేబుల్ టెన్నిస్, చెస్, కేరమ్స్, టాయ్ గన్ షూటింగ్, జిమ్ పరికరాలను పరిశీలించారు. వీలైనంత త్వరగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం కాంచనగర్‌లోని స్పోర్ట్స్ పార్కు, ఆల్‌బ్యాంక్ కాలనీలో యోగా పార్కులను సందర్శించారు. జేఎన్‌రోడ్డులోని స్ట్రామ్ వాటర్ డ్రెయినేజీ పనులను పరిశీలించారు. నగరంలో ఇప్పటి వరకు 23 కిమీల మేర స్టోమ్ వాటర్ డ్రెయిన్ లైన్లు ఉండగా వాటికి అదనంగా మరో 10 కిమీ మేర నిర్మించాల్సిన అవసరం ఉందని పిన్సిపల్ సెక్రటరీ దృష్టికి కలెక్టర్ తీసుకెళ్లారు.సమగ్రమైన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) రూపొందించి సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. అనంతరం హుకుంపేటలో నూతనంగా నిర్మిస్తున్న 50.6 ఎంఎల్‌డీ సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. డిసెంబరులోపు సీవేజ్ ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. నగరంలో బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగరంలో ముఖ్యమైన కూడళ్లు, ప్రదేశాల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించడానికి ప్రత్యేకమైన డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరు వ్యర్థాలను కాలువలలో వేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గోదావరి బండ్‌రోడ్డులో నిర్మాణంలో ఉన్న రివర్ ఫ్రంట్ పరిశీలించారు. ఇందులో గ్రీనరీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. స్లాటర్ హౌస్, గోకవరం బస్టాండ్ వద్ద మహిళా మార్ట్‌లను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకి ప్రత్యేక బ్రాండింగ్ కలగచేసే క్రమంలో అవని అనే పోర్టల్ ద్వారా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంట జేసీ ఎస్ చిన్నరాముడు, అడిషనల్ కమిషనర్ పివి రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజవల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎస్ఈలు ఎంసి హెచ్ కోటేశ్వరరావు, జిజపాండురంగారావు, ఈఈలు మాధవి, రీటా, మదర్సాఆలీ తదితరులు పాల్గొన్నారు.



దొమ్మేరు సొసైటీ వద్ద యూరియాకు రైతుల క్యూ

యూరియా..దయలేదయ్యా!

కొవ్వూరు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గత కొంతకాలంగా యూరియా అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంప్లెక్స్ ఎరువులపై ప్రభుత్వం సబ్సిడీని తీసివేయడం, ఎరువుల ధరలు పెరగడంతో రైతులు యూరియా అధికంగా వాడుతున్నారు. ప్రభుత్వం నానో యూరియా వాడాలని అవగాహన కల్పిస్తున్నప్పటికీ నానో యూరియా స్ప్రే చేయడానికి రైతులు అదనంగా డ్రోన్లను వినియోగించాలి. దానికి అదనంగా ఖర్చు పెరగడంతో యూరియా బస్తాలవైపే ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువుల స్థానంలో యూరియా అధికంగా వాడడంతో కొరత ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు.మరో పక్క జిల్లాకు వచ్చిన యూరియాను లారీలలో లోడ్ చేయడానికి ద్వారపూడిలో కార్మికులు అనాసక్తి చూపడంతో కొవ్వూరు డివిజన్‌కు యూరియా సరఫరా చేయడంలో జాప్యం అవుతుంది. వ్యవసాయాధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టక పోవడంతోనే యూరియా కొరత ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదించి యూరియాను సరఫరాచేసి అన్నదాతలను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

యూరియాకు రైతుల ఆందోళన

తాళ్లపూడి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : మలకపల్లి సొసైటీ వద్ద శుక్రవారం యూరియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. సొసైటీ వద్దకు యూరియా లారీ వచ్చిందని సమాచారం అందిన వెంటనే తిరుగుడుమెట్ట, మల కపల్లి, పెద్దేవం గ్రామాల రైతులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. వెంటనే యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎకరానికి కనీసం మూడు బస్తాల యూరియా అవసరమని.. పంట చేలల్లో మొదటి దఫా మాత్రమే యూరియా వేశామని 10 రోజులైనా రెండో దఫా యూరియా చల్లలేదని రైతుల వాపోయారు. తమకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో కొత్తగా 217 పోలింగ్ కేంద్రాలు : డీఆర్‌వో

రాజమహేంద్రవరం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి):బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి రాజకీయ పార్టీలు నిర్దీత ఫార్మాట్‌లో వివరాలను సమర్పించాలని డీఆర్‌వో టి.సీతారామమూర్తి కోరారు.ఈ మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొత్తగా 217 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిఫారసు చేశామన్నారు.అనపర్తిలో 20, రాజానగరం 22, రాజమహేంద్రవరం సిటీ 22, రూరల్ 42, కొవ్వూరు 36, నిడదవోలు 43, గోపాలపురంలో 32 కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు పంపామ న్నారు. ప్రస్తుత ఓటర్లు 16,22,667 మంది ఉన్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్‌లో 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూశామన్నారు.